నవతెలంగాణ
మన తెలుగు దినపత్రిక
1
మెదక్
సోమవారం | 20 జనవరి 2025 | www.navatelangana.com

'తెలుగు కీర్తి' పురస్కారానికి ఎంపికైన మోటూరి నారాయణరావు



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి, జర్నలిస్టు డాక్టర్ మోటూరి నారాయణరావు తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ చైర్మెన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాషా, సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా పనిచేస్తూ.. సాహిత్య, సామాజిక సేవా ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ,బుక్ ఆఫ్ రికార్డ్స్ , వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21న విజయవాడలోని శ్రీ కౌత పూర్ణానంద్ విలాస్ కళా వేదికపై జరిగే జాతీయ సమావేశంలో తెలుగు కీర్తి పురస్కారం అందుకోనురటంపై నారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా భవన్‌కు పాదయాత్ర



నవతెలంగాణ-కోహీర్ : మండలంలోని మాద్రి గ్రామంలో టొరెంట్ గ్యాస్ ఏజెన్సీని, పైప్‌లైన్ నిర్మించడాన్ని నిరసిస్తూ సదరు గ్రామస్తులు తమ గ్రామం నుంచి ప్రజాభవన్ వరకు ఆదివారం పాదయాత్ర తను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా అనుమతి లేకుండా గ్యాస్ పైప్‌లైన్ నిర్మిస్తున్నారని మండిపడ్డారు. పొరపాటున గ్యాస్ లీక్ అయితే ఊరు ఊరే సర్వనా శమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఊరు మధ్యలో నుంచి గ్యాస్ పైప్‌లైన్ వేస్తే రైతులకు కూడా ఇబ్బందులు వస్తాయన్నారు. ఇక్కడ గ్యాస్ నిర్మిస్తే నిప్పు వెలిగించడం కూడా వీలు అవ్వదని భయాం దోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఐదేండ్ల నుంచి పోరాడుతున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. అందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ప్రవీణ్ కుమార్, భాను ప్రసాద్, మోష, రామ్‌రాజ్, ఎన్.అనిల్, చింటూ, చిన్న, ఏసు తదితరులు పాల్గొన్నారు.

మరో 4 కొత్త పథకాలు





- 21 నుంచి 24 వరకు గ్రామ సభలు
- రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా...
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు
- లబ్ధిదారుల ఎంపికలో అనేక కొర్రీలు
- గ్రామ సభల నిర్వహణకు అధికారుల ఏర్పాట్లు
- అర్హులందరికీ పథకాలు వర్తింప చేయాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాల అమలుకు శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 26న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి నాలుగు పథకాల్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టేందుకు అధికారులు ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారుల్ని గుర్తించే ప్రక్రియలో అనేక కొర్రీలు పెట్టేలా నిబంధనలు పెట్టినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా రైతు భరోసా సాగు యోగ్యమైన భూముల సర్వే పేర లబ్ధిదారుల్ని తగ్గించాలని చూస్తున్నారు. రేషన్‌కార్డుల మంజూరీలోనూ కుల గననకు సర్వేను ప్రామాణికం చేయడం, ఇందిరమ్మ ఇళ్లను స్థలాల్లేని వాళ్లకు ఇవ్వకపోవడం వంటి అంశాలపై చర్చ జరుగుతోంది.

అర్హులైన ప్రతి ఒక్కకీ రేషన్‌కార్డ్స్, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అలాగే సాగు చేయబడిన భూములకు తప్పనసరిగా రైతు భరోసా ఇస్తామంటుంది. అయితే రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం మాత్రం నిరంతర ప్రక్రియ అంటోంది. దశలవారిగా ఆ రెండు పథకాలను అమలు చేయనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల కోసం ఎప్పటి నుంచో మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేశారు. ఇటీవల ప్రజా పాలనలోనూ తెల్ల కాగితాలపై దరఖాస్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలనలో భారీ ఎత్తున దరఖాస్తు చేశారు. రైతు భరోసా గత ప్రభుత్వంలో మంజూరైన రైతులంతా ఎదురు చూస్తున్నారు. కొత్తగా భూమిలేని పేద కుటుంబాలకు ఇవ్వనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయం కోసం కూడా లక్షలాదిగా దరఖాస్తు చేశారు. ఎంత మందికి వివిద పథకాల కింద లబ్ధిచేకూరనుందనేది గ్రామ సభల్లో నిర్ణయించనున్నారు.

21 నుండది గ్రామ సభలు

కొత్తగా అమలు చేయనున్న నాలుగు కొత్త పథకాల కింద ఎవరు అర్హులనేది చర్చించి నిర్ణయించేందుకు అధికార యంత్రాంగం గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 1615 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. స్పెషలాఫీసర్లు గ్రామ సభల నిర్వహణ సవ్యంగా సాగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ సభల్లో కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల్ని స్వీకరిస్తారు. ప్రజా పాలన కేంద్రాల్లోనూ ఇప్పటి వరకు దరఖాస్తు చేయని వాళ్ల నుంచి కూడా దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామ సభల్లో ప్రజాభిప్రాయాలు, ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

వ్యవసాయ భూములున్న రైతులు పంటలు సాగు చేస్తేనే రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందుతుందని అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకంలో ప్రతి సీజన్‌లో ఎకరాకు రూ.6 వేల చొప్పున ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నారు. రియల్ ఎస్టేట్‌గా మార్చిన భూములు, ప్రాజెక్టులు, రోడ్లు ఇతర అవసరాల కోసం ప్రభుత్వం సేకరించిన భూములు, సాగుకు అనుకూలంగా లేని భూముల్ని గుర్తించేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా సర్వే చేసి గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు గ్రామాల్లో ఏ రైతు ఎంత భూమిలో ఏఏ పంటలేశారనేది అధికారులు లెక్కలు తీస్తున్నారు. దీంతో భారీ ఎత్తున రైతు భరోసా లబ్ధిదారులు తగ్గే అవకాశముంది. మరో పక్క భూమిలేని పేద కుటుంబానికి సీజన్‌కు రూ.6 వేలు, ఏడాదికి రూ.12 వేల సాయం ఇవ్వనున్నారు. ఈ పథకంలో లబ్ధిదారు కావాలంటే ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసి ఉండాలి. మహిళ పేరిట బ్యాంక్ ఖాతా ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలోని పేద కుటుంబాలకు తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్న గుంట, రెండు గుంటల భూములున్నాయి. వాటికి ధరణిలో పట్టాదారు పాసుపుస్తకాలిచ్చారు. గుంట ఐదారు గుంటల భూమి ఉన్నంత మాత్రాన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వకపోతే కూడా లబ్ధిదారుల సంఖ్య తగ్గనుంది.

రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ

కొత్త రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం చెబుతోంది. నిరంతరం ప్రజల నుంచి దరఖాస్తుల్ని స్వీకరించి పరిశీలించి అర్హులకు మంజూరు చేస్తామంటున్నారు. దరకాస్తు దారులందరికీ ఒకే సారి మంజూరు చేయడం కాకుండా దశల వారిగా కొంత మందికి మాత్రమే మంజూరు చేయనున్నారు. నియోజవకర్గానికి 3500 ఇళ్లు మాత్రమే కేటాయించారు. దరఖాస్తులు మాత్రం మెదక్ జిల్లాలో 191100, సిద్దిపేట జిల్లాలో 230483, సంగారెడ్డి జిల్లాలో 318775 దరఖాస్తులొచ్చాయి. వీరందరికీ ఇవ్వడానికి మరో పదేళ్ల పట్టే అవకాశంలేకపోలేదు. మరో పక్క ఇంటి స్థలం ఉన్న వాళ్లు, లేని వాళ్లంటూ రెండు జాబితాల్ని తయారు చేసి గ్రామ సభల్లో ప్రదర్శిస్తారు. మరి ఇంటి స్థలం లేని పేదలకు ఎప్పుడు స్థలం, ఇళ్లు ఇస్తారనేది చెప్పట్లేదు. రేషన్‌కార్డుల లబ్ధిదారుల జాబితా సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆధారంగా తయారు చేశారు. అయితే తుది జాబితాల్ని ఎప్పుడు ప్రకటిస్తారో కూడా చెప్పట్లేదు.

బుద్ధ విహార్‌ను ప్రారంభించిన హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేటలో బుద్ధ విహార్ మైత్రి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఉప్పర మల్లేశం న్యాయవాది ఇంటి పైభాగంలో ఏర్పాటు చేసుకున్న బుద్ధ విహార్ ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికే కాదు ప్రపంచానికే బౌద్ధం అవసరం అని, బౌద్ధంతోనే శాంతి మార్గాలు ఉన్నాయని, బుద్ధ విహార్ ను ప్రారంభిచడం సంతోషంగా ఉందన్నారు. సిద్దిపేటలో కూడా బుద్ధ విహార్ అవసరం అని, అందుకు నా వంతు కృషిగా విహారాన్ని నిర్మించుటకు ప్రయత్నిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ భిక్షు మోక్షానంద్, రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం, జిల్లా అధ్యక్షులు ఎనగందుల శంకర్, జిల్లా కార్యదర్శి ముత్యాల నరసింహులు, ఉపాధ్యక్షుడు వాగమరే సునీత, శ్రీనివాస్ గౌడ్, బుద్దిస్ట్ మెంబర్లు అనిల్ రెడ్డి, భీమ్ రావు, సాయిబాబా పాల్గొన్నారు.

ఇర్కోడు మల్లన్న దేవున్ని దర్శించుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు



-తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కృషితో కాళేశ్వరం జలాలు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ఇర్కోడు మల్లన్న దేవుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలో జరుగుతున్న మల్లన్న ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయను మాట్లాడుతూ ఇర్కోడ్ మల్లన్న, కొమరవెల్లి మల్లన్న ఉత్సవాలు ఒకేరోజు జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇర్కోడ్ మల్లన్నను చుస్తే కొమురవెల్లి మల్లన్నను చుసినంత ఆనందం ఉందన్నారు. అంతే పుణ్యం దక్కాలని ప్రజలందరూ సంతోషంగా వర్ధిల్లాలని అన్నారు. సీఎం కేసీఆర్ కృషితో ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో రంగనాయక సాగర్ విరాజీల్లుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, సత్యనారాయణ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ రడ్డి, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

సీపీఐ(ఎం) మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

జీప్ జాత కళాబృందానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం, జిల్లా కార్యదర్శి కే నర్సమ్మలు నిజాంపేట మండల కేంద్రంలో స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేసి కార్మికుల శ్రమను దోచుకుంటుందని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి కే నర్సమ్మ , సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోకి జీప్ జాత యాత్ర సందర్భంగా మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ దారులకు తీరని నష్టం చేస్తుందన్నారు. ఒక రైతు పండించిన పంటకు ధరలు నిర్ణయించే అధికారం లేకుండా ఉన్నదని, కార్మికులు రోజు పనిచేస్తే పని గంటలు పెంచిందని ఎనిమిది గంటలు పని చేసే కార్మికుడు 12 గంటల నుండి 16 గంటలు పెంచిందని మండిపడ్డారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి లో జరిగే సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు కర్షకులకు పిలుపునిస్తున్నామన్నారు.


తొమ్మిదవ రోజు రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన సిపిఎం పార్టీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రం నుండి నాలుగు గ్రామాలకు వెళ్లే నస్కల్ రోడ్డు వెంటనే బీటీ రోడ్డు వేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కే నర్సమ్మ కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పందించి నాలుగు గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే రోడ్డుపనులు మొదలుపెట్టిన తగు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పనులు మొదలు పెట్టేవరకు నాలుగు గ్రామాల ప్రజల వెంట ఉండి సంఘీభావం తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జీప్ జాత బృందం ఎల్లయ్య రాజు రమేష్ నవీన్ లు మద్దతు తెలుపగా, నస్కల్ గ్రామస్తులు ఎల్లం యాదవ్, దేశెట్టి లింగం, దుబాసి సంజీవ్, దొంతరమైన దుర్గయ్య, మెట్టు సీతారాములు, గుమ్మల మైసయ్య, ఎండి హబీబ్, బేక్మల్లె రాజ్యం, పాల్గొన్నారు.

డా. సామ సువర్ణాదేవికి జాతీయ పురస్కారం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్న డాక్టర్ సామ సువర్ణాదేవి విభిన్న కళారత్న, స్వర్ణ కంకణ, శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక వారిచే జాతీయస్థాయిలో సంక్రాంతి ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ రచయిత, చిత్ర దర్శకులు, సాహితీవేత్త దూడపాక శ్రీధర్ ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. యోగేంద్ర వేద పండితుల చేతుల మీదుగా స్వర్ణ కంకణం, శాలువాలతో, జాతీయ సంక్రాంతి పురస్కారం - 2025 డాక్టర్ సామ సువర్ణాదేవి కి అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సత్కారం మరింత బాధ్యత పెంచినదని అన్నారు.

ఎంఐఎం జిల్లా అధ్యక్షునిగా ఎం.కె. నిజాముద్దీన్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎంఐఎం సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా న్యాయవాది ఎంకే. నిజాముద్దీన్‌ను హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం జాతీయ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎంకే నిజాముద్దీన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే కార్వాన్, జిల్లా ఇంచార్జ్ కౌసర్ మోయురుద్దీన్, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

నాసిరకం పనులు చేపడితే కఠిన చర్యలు

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ
- అందోల్‌లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాసిరకం పనులను సహించేది లేదని, నాసిరకం పనులు చేపడుతున్న గుత్తేదారులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. నియోజకవర్గంలోని అందోల్, పుల్కల్ ప్రభుత్వ విద్యాసంస్థలను ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పుల్కల్ మండలంలోని కేజీబీవీలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పుల్కల్, అందోల్ మండలాల్లోని మోడల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కాలేజీలను సందర్శించారు. స్కూళ్లలో నిర్మిస్తున్న మోడ్రన్ కిచెన్స్, డైనింగ్ హాల్స్ డిజిటల్ క్లాస్‌రూమ్స్, పేరెంట్స్ వెయిటింగ్ హాల్స్, సెక్యూరిటీ రూమ్స్, టాయి లెట్స్, కాంపౌండ్ వాల్స్, తదితర నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యాసంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ఎక్కడైనా లోపాలు ఉన్నట్టు అధికారులు గుర్తిస్తే వెంటనే వాటిని గుత్తేదారులతో సరి చేయించాలన్నారు. నాసిరకంగా పనులు చేపట్టే గుత్తేదార్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. త్వరగా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, టీచర్లతో మాట్లాడారు. వారి బాగోగులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత టీచర్ల దేనని గుర్తు చేశారు. అన్నిరకాల సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వా నిదన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టీచర్లకు సూచించారు. అందోల్ నియోజకవర్గాన్ని ఉమెన్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే అనేక పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పామని, ఇటీవలే నర్సింగ్ కాలేజీ కూడా ప్రారంభించామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు వచ్చి అందోల్‌లో చదువుకుంటుకున్నారని, వారందరీ బాగోగులూ చూసుకోవాల్సిన బాధ్యత అందోల్ ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. త్వరలోనే కొత్త నర్సింగ్ కాలేజీ భవనం, హాస్టల్, హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున మరింత శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి సూచించారు. పుస్తకాలు, ఇతర వసతులు కావాలంటే టీచర్లను అడగాలన్నారు. సబ్జెక్ట్‌లో సందేహాలు ఉంటే వెంటనే టీచర్లను అడిగి తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. టీచర్లు ఎక్కువసేపు పిల్లలతో ఉండాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని మంత్రి సూచించారు. పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్నారు. భోజనం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ప్రభుత్వం రూపొందించిన నూతన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థు లకు ప్రతిరోజు అందించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, ఆర్డీఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు పట్లలో ప్రవీణ్, రావులు, కౌన్సిలర్లు కోరబోయిన నాగరాజు, హరికృష్ణ గౌడ్, కళాశాలప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రైతు భరోసా అందిస్తాం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అర్హులందరికీ రైతు భరోసా, భూమిలేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భరోసా ఇస్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26వ తారీఖున రైతు భరోసా అందరికీ ఇస్తామని, భూమి ఎంత ఉన్నా అందరికీ ఇస్తామన్నారు.. రాళ్లు రప్పలు ఉన్న భూములకు కూడా వర్తిస్తుందన్నారు. పెద్ద రైతులకు కూడా రైతు భరోసా ప్రభుత్వ అందిస్తామన్నారు. ఇందిరమ్మ భరోసా కింద ఏడాదికి రూ.12,000 మహిళల అకౌంట్లో వేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇస్తామన్నారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం సలహాలు, సూచనలు తీసుకుందని.. ఎమ్మెల్యేలుగా తాము పలు సూచనలు చేశామన్నారు. రైతు భరోసా అందరికీ ఇప్పిచ్చే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్, వైస్ చైర్మెన్ దారం శంకర్ సేటు కౌన్సిలర్లు నర్సింలు, రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ మహనీయుల చరిత్రతో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల చరిత్రతో క్యాలెండర్ ముద్రించడం అభినందనీయ మన్నారు. విద్యార్థి సంఘాలు మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లడంలో మొదటి భాగంలో ఉండాలన్నారు. అదేవిధంగా మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. రాష్ట్రం లో మెడికల్ విద్యా వ్యవస్థ పటిష్ట పరచడం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దానికి విద్యార్థి సంఘాల సపోర్ట్ ఉండాలని.. ఆరోగ్య విషయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం చేస్తున్నదన్నారు. సమాజంలో జరుగుతున్న తప్పుడు ధోరణిల పట్ల విద్యార్థి సంఘాలు ఎప్పటికప్పుడు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకెళ్లాలని సూచిస్తూ సంఘ నాయకులను అభినందించారు. క్యాలెండర్ ఆవిష్క రించిన వారిలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాజేష్, నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు మణికంఠ, కోటేషన్, హైదరాబాద్ జిల్లా నాయకులు తిరుపతి, రాజు, సురేష్, హరీష్ తదితరులున్నారు.

నిబంధనలు పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద చేపడుతున్న నియా మకాల్లో నిబంధనలు పాటించని అధికారులను ఉద్యోగం నుంచి తొలగించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో పని చేసిన వారికే ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ.. మెడికల్ కళాశాలలో అధికారులు.. ప్రజాప్రతి నిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూల ంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటే అధికారులకు చేతులు తడిస్తే తప్పా.. ఇచ్చే పరిస్థితి లేదని ఆరోపించారు. అందులో పని చేస్తున్న కార్మికులను కాదని అధికారులు కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారన్నారు. ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాల పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని ప్రశ్నించారు. నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇప్పటికైనా కళాశాల అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు సదా నందం, మహేందర్, నాగరాజు, సునీత, లక్ష్మణ్, శ్రీనివాస్, నాగార్జున, భాగ్యలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

మహాసభల సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

- సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి
- పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజ్



నవతెలంగాణ-సదాశివపేట

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను నిర్వహించనున్న నేపథ్యంలో.. సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ కాలనీలో పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌ను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజ్, సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్‌కుమార్ ఆదివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. ఇప్పటికే జిల్లాలో అనేక రకాల ప్రజా సమస్యలపై సీపీఐ (ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. కాగా యువకుల్లో నైపుణ్యం వెలికి తీయడానికి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలు, సెమినార్లు అనేక చోట్ల నిర్వహించినట్టు చెప్పారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు. అలాగే పార్టీ మహాసభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏరియా కమిటీ సభ్యులు అనిల్, రమేష్ గౌడ్, ఏషియాబ్ ఎండి, ఖయ్యూం, నాయకులు మల్లేష్, శ్రీశైలం, క్రీడాకారులు పాల్గొన్నారు.



గ్యాస్ సిలిండర్ పేలి.. వికలాంగురాలు సజీవదహనం

నాగ్దార్ గ్రామంలో ఘటన



నవతెలంగాణ-కల్హేర్

గ్యాస్ సిలిండర్ పేలి మంటల్లో చిక్కుకొని వికలాంగురాలు సజీవ దహనమైంది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలంలోని నాగ్దార్ గ్రామంలో జరిగింది. కల్హేర్ ఎస్సై వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్దార్ గ్రామానికి చెందిన కంది లింగయ్యకు ఒక కుమారుడు, కూతురు ప్రేమల(50) ఉన్నారు. ప్రేమల పుట్టుకతోనే దివ్యాంగురాలు కావడంతో.. తండ్రి ఉన్నంతకాలం ఆయన సంరక్షణలో పెరిగింది. తండ్రి మరణానంతరం ఇంట్లో నుంచి కుటుంబ సభ్యులు బయటకు పంపివేశారు. దాంతో ఆమె గ్రామంలోని పాఠశాల భవనాల్లో, ప్రయాణ ప్రాంగణంలో, పాడుపడిన ఇళ్లల్లో నివాసం ఉంటూ కాలం గడిపేది. ఇటీవల గ్రామానికి చెందిన ఓ దాత ఎస్సీ కాలనీ పక్కనే రేకుల షెడ్డు నిర్మించి ఇచ్చారు. గత కొంతకాలంగా ఈ షెడ్డులోనే ప్రేమల జీవనం కొనసాగించేది. శనివారం రాత్రి గ్యాస్ సిలిండర్ పై వంట చేసుకున్న ప్రేమల.. వంట పనులు ముగించుకున్న అనంతరం పూర్తిగా గ్యాస్ సిలిండర్ బంద్ చేయలేదు. కొద్దిపాటి గ్యాస్ లీక్ అయినా ఆమె గమనించలేదు. ఆ క్రమంలోనే షెడ్డులో విద్యుత్ సరఫరా లేకపోవడంతో దీపాన్ని వెలిగించింది. దాంతో ఒక్కసారిగా షెడ్డులో పొగలు, మంటలు అలముకున్నాయి. ఆమె వికలాంగురాలు కావడంతో బయటకు రావడానికి ప్రయత్నించి విఫలమైంది. మంటలు ఉద్రిక్తంగా చెలరేగడంతో రేకులు వేడెక్కి మంటలను ఆర్పేందుకు వ్యక్తులను దగ్గరకు రానివ్వలేదు. అంతలోనే సిలిండర్ పేలిపోవడంతో ప్రేమల సజీవ దహనమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
సోమవారం | 20 జనవరి 2025 | www.navatelangana.com

ఉపాధ్యాయులపై దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధ్యాయులపై దాడులను ఖండిస్తూ, దాడి చేసిన వారిని చట్టపరంగా వెంటనే శిక్షించాలని కోరుతూ.. సంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులందరూ నేడు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలపాలని టీపీటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనువుల రాంచందర్‌లు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడికి కారకులైన వారిని శిక్షించాలని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినప్పటికీ కూడా ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలన్ని కలిసి నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని నిర్ణయించాయన్నారు.

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం పటాన్‌చెరు శాఖ, బండారు హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు వెంకట్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్ గుప్తా, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుశ్రుత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ముగింపు పోటీల కోసం మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-జోగిపేట

మాజీ మంత్రి, దివంగత సిలారపు రాజనర్సింహ మెమోరియల్ క్రికెట్ పోటీలు ఈనెల 26న ముగుస్తున్నాయి. ఈ ముగింపు కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను నిర్వాహకులు కలిసి ఆహ్వానించారు. ఆదివారం సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న క్రీడల ముగింపు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. దానికి స్పందించిన మంత్రి తప్పకుండా హాజరవుతానని ఆర్గనైజర్లకి హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వాహకులు హర్షద్, డాకురి రఘు, సోహెల్ ఖాన్, బిలాల్, కాలేద్ తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా సాగుతున్న రైతు భరోసా సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండంలోని న్యామతబాద్ గ్రామంలో రైతు భరోసాలో భాగంగా అర్హులను రైతుల గుర్తించేందుకు సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు సర్వేను మండల గిర్దవర్ శ్యామ్ రావు, ఏఈఓ సాయిలు ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టారు. నేటితో సర్వే ముగియనుండడంతో.. పలు గ్రామాల్లో సర్వేను ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో న్యామతబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పారావు పాటిల్, సతీష్ పాటిల్, నాగేష్, రామ్ రెడ్డి తదితరులున్నారు.



ఆపదలో ఉన్న వారికి ఓ వరం సీఎం సహాయనిధి

నవతెలంగాణ-జహీరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న వారికి ఓ వరంలా ఉపయోగపడుతున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గెస్ట్‌హౌస్‌లో ఉజ్వల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల వయోపరిమితి పెంపు ప్రతిపాదన ఖండన



నవతెలంగాణ-కొండాపూర్

ఉద్యోగుల వయోపరిమితి పెంపుదల ప్రతిపాదనను ప్రతీసంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని కాన్వెజ్ మహమ్మద్ మొయిజుద్దీన్ అన్నారు. నిరుద్యోగ యువకులు ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వయోపరిమితి పెంపు ప్రతిపాదనను రద్దు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే డీఏ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులం దరూ పాల్గొని ఒకరినొకరు కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ గురువులు హెచ్ఎం చంద్రమౌళి, ఉపాధ్యాయులు శేఖర్, మల్లారెడ్డి, మచ్చేందర్, జ్ఞానుబా, పాపయ్య హరి శ్రీకృష్ణ, మల్లయ్య, గోదాదేవి, వెంకటేశం, సూర్య ప్రకాష్, రమేష్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుధాకర్, విజయ్, భాగయ్య లక్ష్మీ ప్రసన్న, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అబాకస్ మ్యాథ్ పరీక్షలో అక్షర విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-వట్‌పల్లి

జిల్లా స్థాయిలో నిర్వహించిన అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ పరీక్ష పోటీలో వట్‌పల్లి ప్రైవేట్ అక్షర పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారు. జిల్లా కేంద్రంలో అబాకస్ పోటీలను ఆదివారం నిర్వహించారు. బి తారాదేవి, ఇమాన్ వట్పల్లి అనికేత్ గౌడ్, తాటిపల్లి స్ఫూర్తి భైరన్ దిబ్బ జస్వంత్, గౌరెకల్ ముఖ్య అతిథులుగా కంది మండల విద్యాధికారి జోగప్ప, రాష్ట్ర సలహాదారు లింగ గౌడ్, ,విశ్వం ఎడ్యుకేట్ సొల్యూషన్ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ కు చెందిన జీవన్ రెడ్డి హాజరై రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర పాఠశాల ప్రిన్సిపల్ షేక్ హైమద్ అబాకస్ మరియు వేదిక మ్యాథ్ టీచర్ సాగరిక, సంగీత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ధి చేకూరాలి

- అర్హులందరికీ లబ్ధి చేకూరాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- రేపటి నుంచి ప్రారంభంకానున్న గ్రామ సభలపై అధికారులకు దిశానిర్దేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు ఎంపీడీవోలు తహసిల్దార్లు నియోజకవర్గం ప్రత్యేక అధికారులతో ఆమె ఆదివారం మాటాడారు. తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ వంటి పథకాలపై.. రేపటి నుంచి చేపట్టనున్న గ్రామసభలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, చివరి లబ్దిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్ అందిస్తామన్నారు. ఇంతకుముందు జరిగిన సర్వేల్లో దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభకి వచ్చి దరఖాస్తులు ఇస్తే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడ మే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం రేషన్‌కార్డ్‌ల లబ్ధిదారుల జాబితా సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆధారంగా తయారు చేసిందని.. ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కా ర్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో దరఖాస్తులను స్వీకరిం చాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్‌కార్డులకు లేదా కొత్త సభ్యు ల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలి పారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజాఅభి ప్రాయాలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా చేసుకున్న దరఖా స్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖా స్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్దిదా రుల తుది జాబితాను ప్రకటిస్తామన్నారు. ఇంటి స్థలం ఉన్న వారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్‌కు రూ. 6000 చొప్పున ఏడాదికి రూ.12,000 ప్రతి ఎకరానికి ఇవ్వనున్నట్టు చెప్పారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబం 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్‌కు రూ.6000 చొప్పున ఏడాదికి రూ.12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఇవ్వనున్నట్టు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇంటి యజమాని పేరు మహిళా అయి ఉండాలని, మహిళ బ్యాంక్ ఖాతా నెంబరు, ఆధార్ నెంబరును ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల వద్ద ప్రజల కు మంచి నీరు, కుర్చీలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటులేకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-జోగిపేట

2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జోగిపేట బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఇమ్రాన్ ఖాన్, జహంగీర్‌ఖాన్‌లు ప్రత్యేకంగా తయారు చేయించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. 2025 నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరికి అనుకూలించి, వారు అనుకున్న ఆశయాలు నెరవేరాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి, మాజీమార్కెట్ చైర్మెన్‌డిబి. నాగభూషణం, పార్టీ పట్టణాధ్యక్షులు సార శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, ఖాజాపాషా, బీర్ల శంకర్, ఖలీల్, సాయికుమార్(పింటూ), చంటి అనీల్ తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మ కార్యక్రమంలో..

అందోల్ మాజీ ఎంపీపీ రామ గౌడ్ సోదరుడి కుమారుడు, జోగిపేట బీఆర్ఎస్ నాయకుడు ప్రసాద్ గౌడ్ దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని.. ప్రసాద్ గౌడ్ చిత్రపటానికి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

సంక్షేమ పథకాలపై ఆందోళన వద్దు

- అర్హులందరికీ రేషన్ కార్డులు
- జహీరాబాద్ ఆర్డీఓ రాంరెడ్డి



నవతెలంగాణ-న్యాల్‌కల్

కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఆందోళన చెందొద్దని.. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయని జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి అన్నారు. రేజింతల్ గ్రామంలో కొనసాగుతున్న రేషన్ కార్డుల, రైతు భరోసా సర్వేను తహసీల్దార్‌లతో ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. రేజింతల్, మిర్జాపూర్ (బి) గ్రామాల్లో రేషన్‌కార్డుల దరఖాస్తు నమోదు ఎన్ని వచ్చాయో పంచాయతీ సెక్రెటరీలను అడిగి తెలుసుకున్నారు. సాగుకు యోగ్యం కాని భూముల సర్వే ఎంతవరకు జరిగిందో ఆరా తీశారు. ప్రజాపాలన ఆన్‌లైన్ నమోదు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గృహజ్యోతి, సంక్షేమ పథకాలు అందడం లేదని రేజింతల్ గ్రామస్తులు కొందరు ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఆయన వెంటనే స్పందించి.. కొత్తగా రేషన్‌కార్డుల కోసం పూర్తి వివరాలు నమోదు చేసి దరఖాస్తులను సెక్రెటరీలకు ఇవ్వాలన్నారు. 21 నుంచి 24 వరకు గ్రామసభలు జరగనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, సర్వే టీం అధికారులు అరుణ జ్యోతి, రాంప్రసాద్, సనిత్ రెడ్డి, రాజు, గ్రామ నాయకులు తిరుపతి రెడ్డి, సిరాజోద్దీన్ తదితరులున్నారు.

సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం

- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు
- రాజ్ పుష్ప క్లబ్ హౌస్‌లో సైబర్ నేరాల పై అవగాహన





నవతెలంగాణ-రామచంద్రాపురం

సైబర్ నేరాలపై ప్రతీ ఒకరికి అవగాహన అవసరమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు సూచించారు. తెల్లాపూర్ పరిధిలోని రాజ్ పుష్ప క్లబ్ హౌస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీలో డిజిటల్ అరెస్టుపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీపీ శిఖా గోయెల్ ఆదేశాలతో ఆదివారం అవగాహన కల్పించారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు హరికృష్ణ, కె.వి ఎం ప్రసాద్, సూర్య ప్రకాష్, సంగారెడ్డి జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు డిజిటల్ అరెస్టులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసులె వరూ డిజిటల్ రూపంలో అరెస్టులు చేయరని, డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్ వస్తే సైబర్ నేరగాళ్ల నుంచే వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. సోషల్ మీడియాను అదునుగా చేసుకుని సైబర్ నేరగాళ్లు యువత, సీనియర్ సిటిజన్, విద్యార్థులు అన్ని వర్గాల వారిని టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టొద్దని, గుడ్డిగా అపరిచిత వ్యక్తులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను నమ్మకూడ దన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరుగుతే వెంటనే 1930కు ఫోన్‌కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన గంట వ్యవధిలో (గోల్డెన్ అవర్)లో ఫిర్యాదు చేస్తే నగదు సీజ్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంత రం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ సైబర్ హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, సభ్యులు మదన్మోహన్, వేణుగోపాల్‌రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ వినాయక్ రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పురస్కరించుకొని మండలంలోని లక్డారం గ్రామ శివారులో గల మైనింగ్ క్వారిలలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై టిప్పర్ ఓనర్లు, డ్రైవర్లకు.. రోడ్డు ప్రమాదాల వలన కలిగే ప్రాణ నష్టాలు, తదనంతర పర్యవసానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినాయకొరెడ్డి మాట్లాడుతూ.. డ్రైవర్ వాహనాలను నడుపుతున్నప్పుడు కుటుంబంతో పాటు ఇతర కుటుంబాలను సైతం దృష్టిలో ఉంచుకొని బాధ్యతతో వాహనాలను నడపాలన్నారు. అతి వేగంగా టిప్పర్‌లను నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడొద్దని.. ఓవర్ లోడ్‌ను తీసుకెళ్లొద్దన్నారు. లోడ్ లారీల మీద గ్రీన్‌మ్యాట్ కచ్చితంగా వేయాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సంబంధిత పత్రాలు (లైసెన్సు, ఇన్సూరెన్స్) కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ఇతర మానప్రాణాలతో చెలగాట మాడితే చట్టపర మైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సబ్ ఇన్స్పెక్టర్లు కోటేశ్వరరావు, ఆసిఫ్ అలీ, వెంకట్ రెడ్డి, అంబార్య,ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ప్రారంభమైన 35వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామన్నారు. రెండేండ్ల క్రితం 7 కోట్ల 50 లక్షలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామన్నారు. గత 35 ఏండ్లుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్‌కి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్పనగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, సీఐ వినాయక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు నరసింహారెడ్డి, అఫ్జల్ పాల్గొన్నారు.

బీసీ కులగణన అనంతరమే ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

బీసీ కుల గణన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాల నాయకులు రాములు యాదవ్ డిమాండ్ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని స్థానిక అతిథి హోటల్‌లో జహీరాబాద్ బిసి సంఘాల ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలతో బీసీల కార్యక్రమాన్ని జహీరాబాద్ తాలూకా బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జహీరాబాద్ నియోజకవర్గం బీసీ కులాలు ఐక్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా బీసీలకు రాజకీయంగా ఎన్నికల్లో పోటీ అవకాశం వస్తే.. తప్పకుండా బీసీ బిడ్డలనే ఆయా ప్రాంతాల బీసీ కులాలందరూ కలిసి ముందుండి ఎన్నికల్లో ఓట్లు వేసి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంగం నాయకులు శంకర్ ముదిరాజ్, సత్యనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు గడ్డం జనార్ధన్, జ్యోతి పండాల్, పూల సంతోష్, నాయి బ్రాహ్మణ సంఘం నుంచి ప్రభు, న్యాయవాది దాత్తత్రి, రజక సంఘం నాయకులు సందీప్ కుమార్‌తో పటు పలు బీసీ సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం అని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణయాదవ్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోనింటి మాణిక్‌రావు ఆదేశాలతో క్యాంపు కార్యాలయంలో హుగ్గెళ్ళి గ్రామానికి చెందిన త్రిశూలకి రూ.45,000, మల్చల్మ తాండాకు చెందిన శారదబాయికి రూ.18,000, కాషింపూర్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డికి రూ.60,000, చిరాగ్‌పల్లి గ్రామానికి చెందిన అభిషేక్కి రూ.22,000, బూచినెల్లిలి గ్రామానికి చెందిన అలిగే సునీతకి రూ.60,000, దిడిగి గ్రామానికి చెందిన వీరన్నకి రూ.39,000, బూర్దిపాడ్‌లి గ్రామానికి చెందిన అశోక్ కుమారికి రూ.12,000, హుగ్గెళ్లి గ్రామానికి చెందిన శిరీషకి రూ.11,000, మల్చల్మా గ్రామానికి చెందిన అబ్దుల్ రషీదికి రూ.37,500, హుగ్గెళ్లి గ్రామానికి చెందిన నర్సింలుకి రూ.34,500, మల్చల్మా గ్రామానికి చెందిన షేక్ ఫరీద్ రూ.11,500 ,అర్జున్ నాయక్ తాండా చెందిన జ్యోతికి రూ.12,000 మొత్తంగా 12 మంది లబ్దిదారులకు రూ.3,62,500 విలువ గల చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్‌కుమార్, మైనార్టీ అధ్యక్షులు వహీద్, తాజా మాజీ ఎంపీటీసీ లు రాములు, బస్వరాజ్, తాజా మాజీ సర్పంచ్‌లు కరణ్ రాజ్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

మహాసభల సందర్భంగా కళాకారులకు శిక్షణ



నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు జరగనున్న నేపథ్యంలో ఝరాసంఘం మండలంలోని ఎల్గోయిలో ఆదివారం ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో డప్పు, కోలాటం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఎన్ఎం రాష్ట్ర నాయకులు నల్లగొండ శంకరన్న పాల్గొని.. డప్పు, కోలాటం శిక్షణ ఇచ్చారు. అదే విధంగా ఈనెల 25న సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభలో వివిధ రకాల విశేష కళా రూపాలతో వందల డప్పులు, కోలాటాలు, కళాకారులు హాజరు కానున్నట్టు ఆయన తెలిపారు. కాబట్టి కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో ప్రజా నాట్యమండలి జిల్లా జిల్లాప్రధాన కార్యదర్శి నాగ భూషణం, జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినం అంజయ్య, సభ్యులు ఏసు, జహీరాబాద్ మండల కార్యదర్శి రాజు, ఎల్గోయి నర్సింలు, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం



నవతెలంగాణ-కొండాపూర్

క్రీడలు శరీర ధృడత్వంతోపాటు.. మానసిక ఆనందాన్నిస్తాయని, ఆరోగ్యాన్ని కల్పిస్తాయని శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్, రాజు, సందగళ్ళ సునీల్, ప్రశాంత్ గౌడ్, జాంగిర్, ఎర్రోళ్ల రవి అన్నారు. తొగుర్పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో కళ్యాణ్ బ్రదర్స్ నందు ఆదివారం ఏర్పాటు చేసిన వాలీ బాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎన్నో ప్రయోజనాలను కల్గిస్తాయన్నారు. క్రీడలతో సమయస్ఫూర్తి, ఒకరితో ఒకరికి సమన్వయం, కలసికట్టుగా ఉండటం, ఆత్మవిశ్వాసం, పట్టుదల లాంటి అనేక మంచి అలవాట్లు వస్తాయన్నారు. క్రీడల ద్వారా.. జీవితంలో ఏ విధంగా విజయం సాధించాలనేది ఓటమి నుండే తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ యువత ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా చల్లగిద్దతాండా టీం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని లింగాపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్ సహకారంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీలపల్లి జ్ఞానేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో చల్లగిద్దతాండా విజేతగా నిలవడంతో రూ.15,000 నగదు బహుమతి.. రన్నరప్‌గా నిలిచిన పిఆర్డి వారియర్స్‌కు రూ.8000 బహుమతితో పాటు కప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోర్తాటి పృథ్వీ రాజ్, నార సంతోష్, నీరడి గణేష్, పుచ్చ దీపక్, ఫకీర్ లతీఫ్,గంజాయి నర్సింలు, టెక్మల్ చిన్న పండరి బహుమతులు అందచేసారు.

నవతెలంగాణ
మెదక్
3
సోమవారం | 20 జనవరి 2025 | www.navatelangana.com

మున్సిపల్ సంపదను తోడేళ్లలా కొల్లగొట్టారు

- మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్
తూప్రాన్ మున్సిపాలిటీలో వెన్నుపోటు దారులకు హైకమాండ్ ఎవరో తెలియని పరిస్థితిలో నాయకులు ఉన్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీలో సంక్రాంతి పీడ దినాలు తొలగిపోయాయని, మున్సిపాలిటీలోని సంపదను అడ్డగోలుగా సామాన్యుల నుంచి బిల్ కలెక్టర్లచే వసూలు చేపిస్తూ బిల్లులు కొల్లగొట్టారని విమర్శించారు. అమాయకుల నుంచి పన్నులు వసూలు చేస్తూ గొర్రె తోలు కప్పుకున్న తోడేళ్ల లాగా తోడేసిన విధానం అంటూ ఘాటుగా విమర్శించారు. మున్సిపల్ చివరి సమావేశంలో కనీసం 10 మంది కౌన్సిలర్లు,నాయకుల మధ్య అన్యోన్యత, ఐక్యమత్యం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో అవినీతి సొమ్మును పంచుకోవడంలో తేడాలు రావడంతోనే మూడు గ్రూపులుగా విడిపోయాయని విమర్శించారు. మా పార్టీకి,మాకు కేసీఆర్, హరీష్ రావులే నాయకులన్నారు. అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో చెత్త సేకరణ సరిగా లేదని,వీధిలైట్లు సరిగ్గా రావడంలేదని విమర్శించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బైరం ఉమా సత్య లింగం, బొంది అరుణ వెంకట్ గౌడ్, లావణ్య దుర్గారెడ్డి,తలారి పద్మ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా సర్వేలో తహసీల్దార్



నవతెలంగాణ-నిజాంపేట
రైతు భరోసా సర్వేలో రాష్ట్ర ప్రభుత్వము 4 పథకాలను అమలు చేస్తున్నదని తహశీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. అధికారులు మండల పరిధిలోని నస్కల్, నిజాంపేట, గ్రామాలలో రైతు భరోసా సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఆర్ఐ ప్రీతి, వినయ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సర్వేయర్ ప్రశాంత్, నిజాంపేట పంచాయతీ కార్యదర్శి నర్సింలు, విస్తరణాధికారి శ్రీలత, కారోబార్ కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్సీ శేరి



నవతెలంగాణ-మెదక్
కుచనపల్లి గ్రామంలో మంగలి శ్రీహరి భార్య అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకోన్న ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి సంతాపాన్ని తెలియజేస్తూ శ్రీహరి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కురుమ బయన్న, మీసాల మల్లయ్య, ఇర్ల కీషన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

21, 22 తేదీలలో దివ్యాంగుల సదరం క్యాంపు

డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు
నవ తెలంగాణ-మెదక్
జిల్లాలోని దివ్యాంగులందరికి ఈ నెల 21,22 తేదీలలో సదరం క్యాంప్ ఏర్పాటు చేశామని డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంపు ఉంటుందన్నారు. దివ్యాంగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆధార్ కార్డు జిరాక్స్, మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని ఆయన కోరారు. మంగళ, బుధవారం క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూగవారికి వినికిడి లోపం ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇతరులసహాయం తీసుకునేవారు, సైతం వినికిడి లోపం నడవలేని వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.

ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలో శ్రీవిద్యా స్కూల్ ప్రభంజనం

- అబాకాస్ పరీక్షలో ఉమ్మడి జిల్లా టాపర్స్.
- ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు..



నవతెలంగాణ -పాపన్నపేట
ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్న పేట శ్రీ విద్యా విద్యార్థినిలు ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి మూడు క్యాటగిరిలలో జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ లు సాధించారు. సంగారెడ్డి జిల్లా కందిలో విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో కొత్వాల్ హైస్కూల్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లా నుంచి 32 స్కూల్స్‌కు చెందిన 440 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల పాపన్న పేటకు చెందిన శ్రీజ స్టార్ జూనియర్ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంకు సాధించింది. జూనియర్ స్థాయి లో షిజా తనాయి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించగా సీనియర్ స్థాయి పరీక్షలో ఆఫ్షా ద్వితీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి మూడు కేటగిరిల్లో ర్యాంక్ లు సాధించినట్లు వెల్లడించారు. అబాకస్ లో మంచి ర్యాక్ లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్, కరస్పాండెంట్ నీరలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, అనురాధ..దుర్గ,,స్రవంతి, ఇందిరా, శ్వేత లు ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.

రైతు భరోసా సర్వే నిర్వహిస్తున్న తహసీల్దార్



నవతెలంగాణ-నార్సింగి
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, కౌలు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించనున్న నేపథ్యంలో అర్హుల కోసం నిర్వహిస్తున్న సర్వేను తహసీల్దార్ షేక్ కరీం, మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి ఆదివారం సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి యాదగిరి సర్వే వివరాలను తెలియజేసారు. మండల వ్యాప్తంగా 15382 సర్వే సబ్ డివిజన్‌లలో సర్వే నిర్వహించాల్సి ఉండగా ఆదివారం వరకు 13382 లో సర్వే పూర్తి చేశామని, సర్వే పూర్తి చేసిన 3442 ఎకరాలలో 85 ఎకరాలు సాగు యోగ్యం కానివిగా తేలిందని తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం 45 సర్వే సబ్ డివిజన్‌లలో 20 ఎకరాలు సర్వే చేశామని, సోమవారం నాటికి మండల వ్యాప్తంగా మిగిలి ఉన్న 2 వేల సర్వే సబ్ డివిజన్‌లలో సర్వే వంద శాతం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, సర్వేయర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ శంకర్ గౌడ్ ప్రథమ వర్ధంతి



నవతెలంగాణ-నార్సింగి
దివంగత పీఏసీఎస్ చైర్మన్ గౌడ శంకర్ గౌడ్ ప్రథమ వర్ధంతిని పట్టణ కేంద్రంలో ఆయన కుమారుడు ప్రదీప్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి స్వగృహంలో ఆదివారం నిర్వహించారు. వర్ధంతి కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని శంకర్ గౌడ్‌కు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు శంకర్ గౌడ్‌తో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మంచి నాయకుడని, అందరితో కలిసి పోయే భేషజాలు తెలియని నాయకుడని, ఆయన లేని లోటు స్పష్టంగా కనబడుతుందని, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. శంకర్ గౌడ్ కుటుంబానికి పార్టీలకు అతీతంగా తామందరి సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, తాజా మాజీ ఉప సర్పంచ్ యోగి, తాజా మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, ఓం ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- పిఆర్టియు టీఎస్ రాష్ట్ర నాయకులు సామ్యా నాయక్



నవతెలంగాణ-నర్సాపూర్
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధిస్తున్న ప్రధానోపాధ్యాయులు రాములుపై కొందరు వ్యక్తులు గత నెల 23న దాడి చేశారని, వారిని కఠినంగా శిక్షించాలని పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర నాయకులు సౌమ్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దాడిని ఖండిస్తూ సోమవారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపనున్నామని తెలిపారు. దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని లేకుంటే పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

గత ప్రభుత్వం పెండింగ్ సమస్యలకు ఎందుకు పట్టించుకోలేదు



నవతెలంగాణ-గజ్వేల్ 32
పెండింగ్ సమస్యలపై ఎందుకు స్పందించలేదని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. రింగురోడ్డు, మాత శిశు ఆసుపత్రి, ఎడ్యుకేషన్ హబ్, అనేక పెండింగ్ సమస్యలను పట్టించుకోలేదన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ చేయవలసిన అభివృద్ధిని చేయలేకపోయారని, ఇప్పుడు కూడా ప్రజల్లోకి రావడం లేదన్నారు. 10 సంవత్సరాలకు కాంగ్రెస్ అధికారం వచ్చి పేదలకు రేషన్ కార్డులు ఇస్తుంటే ఓర్వలేక పోతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. పది సంవత్సరాలుగా ఎందుకు గుర్తుంచుకోలేదన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం



నవతెలంగాణ-మెదక్
అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చన్నారు. ఆదివారం మండలంలోని పాతూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డ్ వెరిఫికేషన్ ను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఇంతకుముందు జరిగిన సర్వేలలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభలో వాళ్ళ చేత కొత్త దరఖాస్తులు తీసుకోబడుతా యన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖా స్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్‌ల లబ్ధిదారుల జాబితా సామిజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యా త్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

రైతుల మేలు కొరకే మట్టిరోడ్ల నిర్మాణం

- ఎంపీపీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ

నవతెలంగాణ-శివ్వంపేట
పంటలు పండించే రైతులకు అన్నివిధాలా మేలు జరగడం కోసమే మట్టి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగినదని ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమిష్టి కృషితో చేపడుతున్న మట్టిరోడ్డు పనులను ఆదివారం రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ పొలాలకు వెళ్ళడానికి రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం సెహగల్ సంస్థకు తెలపడంతో రైతుల శ్రేయస్సు దృష్ట్యా గ్రామ శివారులోని ముత్తయ్య చెరువు నుంచి పొలాల మీదుగా రిజర్వ్ ఫారెస్ట్ వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టామని, లోపల ఉన్న పొలాలకు కూడ మట్టి రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు. సెహగల్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో గ్రామంలోని, పొలాలలోని పాత బావులన్నిటిని కూడ పూడ్చి వేశామని, అందుకు సెహగల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కల్లూరి వెంకటేష్, సునందరెడ్డి, పోచయ్య, మాజీ ఉపసర్పంచులు యాదిరెడ్డి, పాండురంగం, మాజీ ఎంపీటీసీ గోవింద్, డాక్టర్ కల్లూరి సంతోష్, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, పైనం సందీప్, రైతులు పాల్గొన్నారు.



స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-శివ్వంపేట
ఉమ్మడి మెదక్ జిల్లాలో అతి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోని పచ్చటి అటవీ అందాల నడుమ వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి మహిమలు ఎంతో గొప్పవని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ధనుర్మాసం పురస్కరించుకొని మూడు నెలల పాటు జరుగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలను ఆదివారం ఆలయ ఈఓ శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు కొంగు బంగా రంగా,కోరిన తీర్చే శ్రీలక్ష్మీనర్సింహస్వామి సికింద్లాపూర్ గుట్టపై స్వయంభూగా వెలవడం ఇక్కడి ప్రజల అదృష్టమని ఆమె అన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు ఆమె సూచించారు. అంతకు ముందు కోనేరు వద్ద, గుట్టపై వెలసిన స్వామివారి సన్నిధిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరి కృష్ణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్ రెడ్డి,జిన్నారం మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుగులోత్ గోవింద్, ఆలయ సిబ్బంది నర్సింహా రెడ్డిలు పాల్గొన్నారు.

గుట్టపైకి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

గుట్టపై కొలువైనున్న స్వామివారి ఆలయానికి వెళ్లే మార్గంలో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.15 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి మరిన్ని నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఆమె అన్నారు.

రేషన్ కార్డుల నమోదు సర్వే పూర్తి



నవతెలంగాణ-శివ్వంపేట
కొత్తగా రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న, రేషన్ కార్డులలో పిల్లల పేర్లు నమోదు చేసుకొనుటకు దరఖాస్తు చేసుకున్న వాటిపై గ్రామాలలో సర్వే పూర్తి చేసినట్లు రేషన్ కార్డుల మండల వెరిఫికేషన్ ఆఫీసర్, ఉప తహసీల్దార్ షఫీయోద్దీన్ అన్నారు. ఎంపీడీఓ నాగేశ్వర్‌తో కలిసి పలు గ్రామాలలో రేషన్ కార్డుల సర్వే నిర్వహించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ షఫీయొద్దీన్ మాట్లాడుతూ మండలంలో నూతన రేషన్ కార్డుల కోసం 727 దరఖాస్తులు, రేషన్ కార్డులలో పేర్లు నమోదు కోసం 1748 దరఖాస్తులు రాగా ఆదివారం కార్యాలయనికి సెలవు దినమైనప్పటికి కూడ సోమవారం నుంచి ఈ నెల 24 వరకు జరిగే గ్రామసభలను దృష్టిలో ఉంచుకుని మొత్తం దరఖాస్తుల వివరాలన్నిటి కూడ సేకరించడం, గ్రామపంచాయతీ కార్యదర్శులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, ఎంపీపీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఒకరికి గాయాలు







నవతెలంగాణ-నార్సింగి
రాష్ట్ర ప్రభుత్వం వాహనదారుల భద్రత కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా పరిధిలోని అన్ని మండలాలలో గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్, సిబ్బందితో వాహనదారుల కు అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాహనదారుల భద్రత కోసం పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేస్తున్నా వాహన దారులు మాత్రం నియమాలు పాటించడం లేదు. మండల పరిధిలోని జాతీయ రహదారి 44పై మేవాతి ధాబా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనిస్తే కారు డ్రైవర్ అతివేగం ప్రమాదానికి కారణమైతే, ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు కోల్పోయే వాడు కాదేమో అన్నట్లుగా కనిపిస్తుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట మండలం బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన చిమ్మనమైన సురేష్ (27) ఆదివారం స్వంత పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై నార్సింగి మండల గ్రామమైన జప్తి శివునూరుకు చెందిన తన మిత్రుడు మైలారం ప్రసాద్‌ను వెంట తీసుకుని చేగుంటకు వెళుతూ మార్గ మధ్యంలో నార్సింగి శివారులోని మేవాతీ ధాబా వద్ద కు చేరుకున్నాడు. రామాయంపేట మండలం రాయిలాపూరు గ్రామానికి చెందిన చాకలి సురేష్ తన కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి బలంగా ఢీ కొట్టాడు. బలంగా ఢీ కొట్టడం వల్ల వాహనం నడుపుతున్న సురేష్ కింద పడి తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా వెనుక కూర్చున్న ప్రసాద్ కూడా గాయపడ్డాడు. విషయం తెలుసుకుని ఇద్దరినీ అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించగా చిమ్మనమైన ప్రసాద్ మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. ప్రసాద మృత దేహానికి పోస్ట్ మార్టం నిమిత్తం పోస్ట్ మార్టం గది కి తరలించగా, గాయపడిన ప్రసాద్ కు చికిత్స అందిస్తున్నారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు.

గొర్రె తోలు కప్పుకున్న తోడేలు మీరే కదా !

- చైర్మన్‌గా తొలగించినా బుద్ధి మారలేదా ?
- తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్
గొర్రె తోలు కప్పుకొని తూప్రాన్ నిధులను కాజేసి, ప్రజల గుండెలను చీల్చిన తోడేలు మీరేనని, చైర్మన్ గా తొలగించినా ఇంకా బుద్ధి మారలేదని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ ఆదివారం విలేకరుల సమావేశంలో విమర్శించారు. నాలు గేళ్ల తూప్రాన్ ప్రజల రక్తం తాగారని, నిర్మాణాల్లో ఇసుక, సిమెంటు పిడికెడు కూడా కలపని చరిత్ర మీదని, అందుకే మీ జీవితంలాగానే డివైడర్లు రోజుకొకటి కూలిపోతు న్నాయన్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన వాహనాలతో పాటు సిబ్బందిని సైతం స్వంత పనులకు వాడుకున్న చరిత్ర ప్రజలందరికి తెలుసన్నారు. మీ నాలుగేళ్ళ అవినీతి పాలనపై విజిలెన్స్‌కు, అవినీతి నిరోధక శాఖకు, ఇతర విచారణ సంస్థల దర్యాప్తుకు సిద్ధం కావాలని సూచించారు. తూప్రాన్ మున్సిపాలిటీలో అవినీతి చేసి, ఎక్కడెక్కడ ఆస్తులు కొన్నా రో, ప్రజలతో పాటు ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ శాఖల దగ్గర సమాచారం ఉందన్నారు. రాజకీయ అసూయతో అబి. వృద్ధి పనులను అడ్డుకుంటున్నారన్నారు. ఇప్పుడు తూప్రాన్ ప్రజలు ప్రశాంతతో, ఐకమత్యంగా ఉన్నారని, అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తి చేస్తున్నామని, అన్ని వార్డుల ను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తూ తూప్రాన్ మున్సిపాలిటీ సంపూర్ణ వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. అనవసరమైన మాటలు అడ్డగోలుగా మాట్లాడటం, అడ్డంకులు సృష్టిం చడం ఇకనైనా మాను కోకపోతే ప్రజలు సరైన సమయంలో, సరైన బుద్ధి చెబుతారన్నారు. ఆ రోజు ఎంతో దూరం లేదని జ్యోతి కృష్ణ ముదిరాజ్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి తెలిపారు.

కూలీలకు రేట్లు పెంచాలి



నవతెలంగాణ- మెదక్
ప్రభుత్వం వెంటనే కూలీలకు రేట్లు పెంచాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కె.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కేవలం కిషన్ భవనంలో ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల గౌరయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి బి బస్వరాజ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కార్మిక కర్షక ఐక్య పోరాటంలో 1982 సంవత్సరంలో వ్యవసాయ కూలీలు తమ హక్కుల కోసం సమ్మె సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలో సమ్మె చేపట్టగా ప్రభుత్వం కాల్పులు జరిపిందన్నారు. ఈ కాల్పుల్లో పదిమంది వ్యవసాయ కూలీలు చనిపోవడంతో దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల హక్కుల కోసం. రైతుల కోసం కార్మికుల కోసం దేశ వ్యాప్త ఉద్యమాలు వెలిశాయన్నారు. నాటి పోరాట స్ఫూర్తితోనే ఈ రోజు కార్మికులు, రైతుల హక్కులు వ్యవసాయ కూలీల వేతన హక్కులు చట్టాలు సాధించగలిగామన్నారు. పదిమంది కూలీలు మరణించడంతో ప్రతి కార్మికుడు రూపాయి చనిపోయిన కార్మికులకు విరాళంగా వేయాలని నాడు దేశభక్తి పిలుపునియ్యడంతో దేశవ్యాప్తంగా ఉద్యమం జరిగిందని అన్నారు. నాటి కూలీల మరణమే నేటి వరకు కార్మిక కర్షక సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని , వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఉపాధి చట్టంలో కూలీలకు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతు సంఘాలు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. రిలే నిరాహార దీక్షలకు కార్మిక కర్షక ఐక్య పోరాట సంఘం సంపూర్ణ మద్దతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీఐటీయూ మెదక్ కన్వీనర్ సంతోష్, కమల రాణి తదితరులు పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ -శివ్వంపేట
మండల పరిధిలోని రత్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పాఠశాలలో 1994-95, 1997-98 టెన్త్ బ్యాచ్ విద్యార్థులంతా ఒకే చోట చేరి చిన్ననాటి చిలిపి చేష్టలను, మధుర స్మృతులను స్మరించుకుని, ప్రస్తుత కుటుంబ స్థితిగతులు, ఉద్యోగ, వ్యాపార వివరాలను ఒకరికొకరు అడిగి తెలుసుకుని సందడి చేశారు. గతంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రవీందర్ చారి, వెంకటేశం, సత్యనారాయణ రెడ్డి, విద్యాసాగర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసి ఆశీస్సులు అందుకున్నారు. మధుర జ్ఞాపకాల కోసం అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. అనంతరం గురువులతో కలిసి విందు భోజనాలు చేశారు.


క్రీడల్లో గెలుపోటములు సహజమే

- బహుమతుల ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే సునీత రెడ్డి




నవతెలంగాణ-నర్సాపూర్
క్రీడల్లో గెలుపోటములు సహజమేనని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటమి చెందిన క్రీడాకారులు దిగులు చెందకుండా విజయం కోసం ప్రయత్నించాలని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల శరీర దృఢత్వంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. క్రీడల వల్ల ఒకరి మధ్య ఒకరికి స్నేహ భావం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు క్రీడాకారులు ఉన్నారు

కానిస్టేబుల్‌గా వెళ్లి.. ఎస్ఐగా ప్రమోషన్ పొంది



నవతెలంగాణ-శివ్వంపేట
కనిపెంచిన తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని, గ్రామంలో యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఆలోచించి, పట్టుదలతో ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది.. నేడు ఎస్ఐగా ప్రమోషన్ పొందాడు మండలంలోని దొంతి గ్రామానికి చెందిన ఆముద వెంకటేశం. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, వీరమణి దంపతుల కుమారుడైన వెంకటేశం ఉమ్మడి మెదక్ జిల్లాలో 1990లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి జహీరాబాద్, కొల్చారం, పాపన్నపేట, మెదక్ పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహించి, 2015లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది అప్పటి నుంచి పలు పోలీస్ స్టేషన్ లలో పనిచేసి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుని ఎఎస్ఐగా ప్రమోషన్ పొంది, ప్రస్తుతం ఎస్ఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకటేషంకు సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ డబుల్ స్టార్స్‌ను వెంకటేష్‌కు అందజేసి అభినందించారు. మండలానికి చెందిన వెంకటేశం ఎస్ఐగా ప్రమోషన్ పొందడంతో ఆయన చిన్ననాటి మిత్రులు శు భాకాంక్షలు తెలియజేశారు.

ఉరి వేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



నవతెలంగాణ-పాపన్నపేట
ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లిలో చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు పొడ్చన్ పల్లి గ్రామానికి చెందిన అరిగే కృష్ణ కూతురు సింధూజ(19) మెదక్ పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతుంది. గత నెల రోజులుగా కాలేజీకి వెళ్లకుండా ఇంట్లో దిగులుగా ఉంటుంది. కుటుంబీకులు కళాశాలకు కచ్చితంగా వెళ్ళమని చెప్పడంతో క్రమంలో ఆవేశానికి గురైన సింధూజ శనివారం మధ్యాహ్నం ఇంట్లో కుటుంబీకులు ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుంది. వెంటనే కుటుంబీకులు గమనించి స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందింది. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాలువ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్



నవతెలంగాణ-తొగుట

కాలువ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుండి దుబ్బాక కాలువకు శనివారం నీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. రైతుల కోరిక మేరకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు కుడ్లేర్ వాగు చందాపూర్ చెక్‌డ్యాం నుంచి జప్తి లింగారెడ్డిపల్లి తుంగ చెరువులోకి వెళ్లే సీసీ లైనింగ్ కాలువను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కాల్వ గేటు వద్ద ఉన్న సమస్యపై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ విషయం రైతులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిలివేరి మల్లారెడ్డి, రైతులు బొడ్డు భూమయ్య తదితరులు ఉన్నారు.

పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని పలు ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆదివారం పర్యటించారు. 38వ వార్డు ప్రజలతో మాట్లాడుతూ మున్సిపల్ పరమైన సమస్యలు ఏవైనా ఉన్నాయా, ఉదయాన్నే మున్సిపల్ వారి చెత్త వాహనం వస్తుందా, ప్రతిరోజు మంచి నీరు సమయానికి సరఫరా అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో వెలుపడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఉదయాన్నే వచ్చే మున్సిపల్ వారి చెత్త వాహనానికి మాత్రమే అందజేయాలని, ఎవరు కూడా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని సూచించారు. అనంతరం మెదక్ రోడ్డు వైపున పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. నవోదయ మెస్ రోడ్డు వద్ద చెత్త ఉండడం గమనించి వెంటనే చెత్త తొలగించాలని, రోడ్డు పైన ఉన్న ఇసుకను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎర్రవల్లి, శివారు వెంకటపూర్ గ్రామాక ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల అధ్యక్షులుగా ఎడమ కర్ణాకర్, కొలిపాక స్వామిలను మాదిగ, మాదిగ ఉపకూలల జేఏసీ మర్కుక్ మండల కన్వీనర్ మొండి బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, మండలాధ్యక్షులు మొండి రమేష్ అధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25న సిద్దిపేట జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మర్కుక్ మండల ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, అధికార ప్రతినిధి రాజశేఖర్ ,ఉపాధ్యక్షులు ప్రసాద్ మాదిగ ,కార్యవర్గ సభ్యులు బొమ్మని ప్రభాకర్ , తదితరులున్నారు

18వ వార్డులో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



నవతెలంగాణ-సిద్ధిపేట

18వ వార్డులో హనుమాన్ నగర్‌లో 160 కెవి ట్రాన్స్ఫార్మర్‌పై చాలా ఇళ్ల కలెక్షన్ ఉండడంతో ప్రతిరోజు కరెంటు ట్రిప్ అవుతుండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి తీసుకువెళ్లగా నూతన ట్రాన్స్ఫార్మర్‌ను మంజూరు చేయించడంతో బాధ తప్పిందని వార్డు బీఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్, అంజిలు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ సాంక్షన్ చేపించిన హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సమస్య పరిష్కారం అయినందుకు వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

21 నుంచి 24 వరకు గ్రామసభలు

- మర్కుక్ తహశీల్దారు ఆరిఫా



నవతెలంగాణ-మర్కుక్

ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభలకు ప్రజలందరూ తప్పనిసరి హాజరుకావాలని మర్కుక్ తహశీల్దారు ఆరిఫా సూచించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గత మూడు రోజులగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణను ఎంపీడీవో ఆశోక్‌తో కలసి తనిఖీ చేశామన్నారు. ఇప్పటి వరకు కొత్త కార్డుల దరఖాస్తులు 354 రాగా. ఈ దరఖాస్తులను ఎఫ్ఎస్సీ కార్డులలో సభ్యులను జోడించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మొత్తం 712 దరఖాస్తులను అన్ని గ్రామ పంచాయితీలలో ఆర్ఐలచే ధృవీకరించ బడుతున్నాయన్నారు. ప్రజా పాలనలో పెట్టిన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా రెవెన్యూ గ్రామాలలోని సాగుకు యోగ్యం కాని భూముల పరిశీలన వ్యవసాయ అధికారులతో కలిసి అతిత్వరగా పూర్త చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న పొన్నం



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలం అంతకపేట గ్రామంలో ఏడుగల మల్లికార్జున స్వామిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అంతకపేట కాంగ్రెస్ అధ్యక్షులు రవి, బీసీ సెల్ బాలరాజు, యాదవ సంఘం అధ్యక్షులు సురేంద్ర రాజయ్య, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన దుబ్బాక ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ ఉద్యమ రథ సారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మిరుదొడ్డి మండల కోఆప్షన్ సభ్యులు హైమద్ మర్యాదపూర్వం కలిశారు. కేసీఆర్‌ను కలవడం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే సంతోష వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు చురుగ్గా పనిచేశారని కేసీఆర్ కొనియాడారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కూడా దుబ్బాక ఉద్యమానికి ఊపిరి పోసిందని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ -నంగునూరు

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పురస్కరించుకుని ఆదివారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి, సిబ్బందితో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులు, యువకులు,ప్రజలకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై వివరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

- గజ్వేల్ ఆటో డ్రైవర్లుకు అవగాహన.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్, రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. ఆదివారం గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో డియం పవన్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి గజ్వేల్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ప్రయాణికులకు యువకులకు పట్టణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కు చేయాలని పేర్కొన్నారు. వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ట్రాఫిక్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- దుబ్బాక చేరుకున్న ప్రచార జాత
- 25న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ



నవతెలంగాణ -దుబ్బాక

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించిన సీపీఐ(ఎం) ప్రచార జీపుజాత ఆదివారం దుబ్బాకకు చేరుకుంది. ఈ సందర్భంగా దుబ్బాకలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. నరసింహులు మాట్లాడారు. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారథి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడేది సీపీఐ(ఎం) అని అన్నారు. ఈనెల 25-28 తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జనవరి 25న జరిగే భారీ ప్రదర్శన, బహిరంగసభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు కార్పొరేట్లు, బడాబాబులకే ఉపయోగపడుతున్నాయి తప్పా.. సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా లేవన్నారు. నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, కార్మికులకు కనీస వేతనాలు అందడంలేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని విద్య, వైద్యం ప్రైవేటీకరణ, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, బలహీన వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక, పేదల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను బలపరచాలని కోరారు. మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారికి వ్యతిరేకంగా పోరాడాలని, ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పార్టీకి ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ హక్కులను కాలరాసేందుకు, రాష్ట్రాల హక్కులను హరించేందుకు సిద్ధమవుతున్న బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువల కోసం పోరాడేందుకు సీపీఐ(ఎం) వామపక్ష ఉద్యమం బలపడాలన్నారు.

అనంతరం సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్ మాట్లాడుతూ... దుబ్బాక నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ ఆధిపత్యం కోసమే కొట్లాటలు జరుపుతున్నారే తప్పా.. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నించడం లేదని విమర్శించారు. దుబ్బాక ప్రాంత అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. తమ పదవుల కోసం పోరాటం తప్ప ప్రజా అభివృద్ధికీ ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే పోరాడుతుందని తేల్చి చెప్పారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో దుబ్బాక ప్రాంత అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. జనవరి 25న సంగారెడ్డిలో జరిగే బహిరంగసభలో దుబ్బాక ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) దుబ్బాక మండల కార్యదర్శి నవీన,దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్,మండల నాయకులు సాజిద్, బత్తుల రాజు, మెరుగు రాజు, మల్లేశం, లక్ష్మీనర్సయ్య, సాదిక్, సంజీవ్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేవలకు 'పీఏసీఎస్'..సంసిద్ధం..



రైతుల సంక్షేమానికి సంపూర్ణ సహాయ సహకారాలందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహకార సంఘం పీఏసీఎస్. మండలంలో పీఏసీఎస్ రైతులకు సేవలు అందించడంతో పాటు కార్యాలయం అభివృద్ధికి పాలకవర్గ చైర్మన్ పెద్దపీట వేశారు.పీఏసీఎస్ భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన చైర్మన్ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల సహకార భవన నిర్మాణానికి సంకల్పించారు.సుమారు రూ.3 కోట్ల నాబార్డు నిధులతో నూతన హంగులతో పూర్తయిన పీఏసీఎస్ భవనం రైతులకు సేవలందించేల రేపు వైభోవపేతంగా ప్రారంభోత్సవానికి సంసిద్ధమైంది.

- రూ.3 కోట్ల వ్యయంతో పూర్తయిన భవన నిర్మాణం
- సకల హంగులతో సిద్ధమైన నూతన పీఏసీఎస్ భవనం
- రేపు వైభోవపేతంగా పీఏసీఎస్ భవన ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి

రైతులే దేశానికి వెన్నెముకలు అనే నానుడికి సంపూర్ణంగా సహాకారం అందించడమే పీఏసీఎస్ ప్రధాన ధ్యేయం.గత నాలుగేళ్ల క్రితం నూతన పీఏసీఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తన్నీరు శరత్ రావు పూర్తి స్థాయిలో రైతులకు సేవలందించడంతో పాటు సంఘానికి ఆర్థికంగా చేయూత అందించాలనే సదుద్దేశ్యంతో నూతన పీఏసీఎస్ భవన నిర్మాణానికి ఆంకురార్పణ గావించారు. కోట్ల వ్యయంతో నిర్మించిన పీఏసీఎస్ భవనం సరికొత్త హంగులతో రూపుదిద్దుకుంది. రైతులతో పాటు ప్రజలకు సేవలందించేల మూడు అంతస్తులతో భవనం నిర్మాణం చేపట్టారు. కింద వాణిజ్య దుకాణాలు, మొదటి అంతస్తులో పీఏసీఎస్ కార్యాలయ కార్యకలాపాలు, మరో అంతస్తులో ఏసీ పంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు.

నిష్పక్షపాతి సేవలకు నిదర్శనం..

తన్నీరు శరత్ రావు,పీఏసీఎస్ చైర్మన్,బెజ్జంకి.



శిథిలావస్థలోకి చేరిన పీఏసీఎస్ భవనంలో రైతులకు పూర్తిస్థాయి సేవలందించడంలో సిబ్బంది ఇబ్బందుల ఎదుర్కొన్నారు. రైతులకు సంపూర్ణంగా సేవలందించడంతో పాటు సంఘానికి సకల సౌకర్యాలతో కూడిన భవనం.. నిర్మించిన భవనం భవిష్యత్తులో సంఘానికి ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేల ప్రణాళికలు రూపొందించి నాబార్డు సహకారంతో నూతన పీఏసీఎస్ భవనం నిర్మించి పూర్తిచేశాం.నూతన పీఏసీఎస్ భవనం నిష్పక్షపాతమైన సేవలకు నిదర్శనంగా నిలిచి రేపు ప్రారంభించుకోవడం ఆనందనీయం.భవిష్యత్తులో మండల పీఏసీఎస్ తన ప్రత్యేకతను చాటనుంది.

సంఘానికి ఆర్థిక వనరులు..


మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు ముందస్తు దృష్టితో నిర్మించిన నూతన పీఏసీఎస్ భవన సముదాయం ఇతరులకు జీవనోపాధితో పాటు సంఘానికి ఆర్థిక వనరులుగా ఉపయోగపడనున్నాయి. కింది అంతస్తులో పూర్తిగా ఇతరుల జీవనోపాధికి వాణిజ్య దుకాణాల సముదాయం,రెండవ అంతస్తులో ప్రజల శుభకార్యాలయాలకు ఏసీ పంక్షన్ హాల్ నిర్మాణాలుగా వినియోగపడనున్నాయి.

ఏ గ్రేడ్ సొసైటిగా విశిష్ట గుర్తింపు

ప్రతి యేటా రూ.కోటి లాభాలతో మండల పీఏసీఎస్ ఏ గ్రేడ్ సొసైటిగా విశిష్ట గుర్తింపు పొందింది.పీఏసీఎస్ సేవలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, రాయితితో ఎరువులు, విత్తనాలు, పంట, గృహ రుణాలు అందిస్తూ విశిష్టమైన సేలందిస్తోంది.

బైరాన్ పల్లి తిరుగుబాటు ఎర్రజెండా నాయకత్వంలోనే

- నిజాం రజాకార్లను తరిమికొట్టిన గ్రామస్తులు



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంపై నిజాం రజాకార్లు దాడికి యత్నించడంతో ఎర్రజెండా నాయకత్వంలో గ్రామస్తులు నిజాం రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర ఉంది. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ఎర్రజెండా నాయకత్వాన ప్రజల కోసం పోరాటం చేశారు, ఎర్రజెండా సీపీఐ(ఎం) పోరాట తత్వానికి ఆకర్షితులైన గ్రామస్తులు. గ్రామాలలో ప్రత్యేక దళాలుగా ఏర్పడి.గ్రామాలలో బురుజులు ఏర్పాటు చేసుకొని నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఎంతో పోరాటం చేశారు. నిజాం రజాకాలను ప్రజలు తరిమికొట్టడంలో ఎర్రజెండా పాత్ర ఎంతో కీలకమని చరిత్ర మరువదు. పేద ప్రజల కోసం ఎర్రజెండా నాయకత్వం ఎంతో మంది పేద ప్రజలకు భూమిలేని నిరుపేదలకు ఎర్ర జెండా సీపీఐ(ఎం) భూమిని పంచి పెట్టిన చరిత్ర ఎంతో ఉందని ఇప్పటికీ గ్రామాలలో చెబుతూ ఉంటారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది ఒక ఎర్రజెండా సీపీఐ(ఎం) తప్ప మరే పార్టీ లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

దాతల సాయం..ప్రాణానికి మళ్లీ ఊపిరి..

- గాయపడిన బాధితుని వైద్యానికి రూ.1.50 లక్షల సాయం
- దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సేకరణకర్తలు



నవతెలంగాణ-బెజ్జంకి

మానవత్వంతో అందించిన కొద్దిపాటి ఆర్థిక సాయం ఓ నిండు ప్రాణాన్ని కాపాడుతుంది. అక్షరాల సత్యమని నిరూపించారు మండలంలోని పలువురు దాతలు. ఎల్లంపల్లికి చెందిన బోనగిరి మహేందర్ ఈ నెల 14న మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్ర రక్తస్రావమై విషమ పరిస్థితుల్లోకి వెళ్లాడు. స్థానిక యువత చాకచక్యంగా వ్యవహరించి మెరుగైన వైద్య చికిత్సకు కరీంనగర్ పట్టంలోని ఆస్పత్రికి తరలించారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న కుటుంబం వైద్య చికిత్స ఖర్చులు భరించే స్థోమత లేదు. స్థానిక యువత, యువజన సంఘాల నాయకులు దాతలు స్పందించి ఆర్థికంగా అదుకోవాలనీ సామాజిక మాధ్యమాల్లో విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో పలువురు దాతలు స్పందించి సుమారు రూ.6 లక్షల ఆర్థిక సాయమందజేశారు. గాయపడిన బాధితుడు మహేందర్ ఆరోగ్యం కుదుటపడుతోందని సమాచారం. మానవత్వంతో తోచిన విధంగా అందజేసిన పలువురి ఆర్థిక సాయం ఒక ప్రాణానికి మళ్లీ ఊపిరి పోసింది. ఆర్థిక సాయం అందజేసిన దాతలకు యువత, యువజన సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.1.50 లక్షల ఆర్థిక సాయం..

మహేందర్ వైద్య చికిత్సకు ముంజ శ్రీనివాస్,శ్రీకాంత్, తూటి మహిపాల్ రెడ్డి, ముంజ సదానందం పలువురి దాతల వద్ద సుమారు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం సేకరించారు. సేకరించిన ఆర్థిక సాయాన్ని కరీంనగర్ పట్టణంలోని ఆస్పత్రి అవరణ వద్ద గాయపడిన మహేందర్ కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. వైద్య చికిత్సకు ఆర్థిక సాయమందజేసిన దాతలకు మహిపాల్ రెడ్డి,బొల్లి సంతోష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఏ మొఖం పెట్టుకొని కాళేశ్వరం నీళ్లు వదిలారు

- కెసిఆర్, హరీష్ రావు కృషివలనే మల్లన్న సాగర్
- మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్:

ఏ మొఖం పెట్టుకొని కాళేశ్వరం నీళ్ల విడుదల చేశారని మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని మీరే ఒప్పుకోవడం కూడా సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్, హరీశ్ రావు లు కాళేశ్వరం కోసం రాత్రింభవళ్లు కష్టపడ్డారన్నారు. ప్రభుత్వం రాక ముందు ప్రాజెక్టుల మీద మీరు అనేక విమర్శలు చేశారన్నారు. కాళేశ్వరం మీద చాలా అబద్ధాలు చెప్పారని, ఒక్క ఎకరాకు నీరు రాదని, కుంగి పోయిందని,కాళేశ్వరం దండుగ అని, కమీషన్ల కోసమే అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారన్నారు. ఇప్పుడు నీరు వదిలడానికి పోటీ పడి ఫొటోలు దిగారన్నారు. కేసీఆర్, హరీష్ రావు ల కృషి వల్ల ప్రాజెక్టులు పూర్తి అయిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూమి సేకరణ చేశారన్నారు. ఒక్క ఎకరకు నీరు ఇవ్వలేదని బట్టి.. లక్ష ఎకరాలకు నీరు అని మంత్రి కొండా సురేఖ ప్రకటన అని, ఏది వాస్తవమన్నారు. హైదరాబాద్‌కు నీరు ఎక్కడి నుంచి వస్తాయి.. మల్లన్న సాగర్ నుంచి సీఎం ఆలోచన ఉంది. వృధా ప్రాజెక్టుల నుంచి హైదరాబాద్ వాసులకు ఎలా నీరు తీసుక పోతారన్నారు. కేసీఆర్ హరిశ్ రావు లను లను విమర్శిస్తే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ.



నవతెలంగాణ-గజ్వేల్

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల చరిత్రతో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ తన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మహనీయుల చరిత్రతో క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని విద్యార్థి సంఘాలు మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లడంలో మొదటి భాగంలో ఉండాలన్నారు. అదేవిధంగా మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ విద్యా వ్యవస్థ పటిష్ట పరచడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దానికి విద్యార్థి సంఘాల మద్దతు ఉండాలని, ఆరోగ్య విషయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అదేవిధంగా సమాజంలో జరుగుతున్న తప్పుడు ధోరణిల పట్ల విద్యార్థి సంఘాలు ఎప్పటికప్పుడు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకెళ్లాలని సూచిస్తూ సంఘ నాయకులను అభినందించారు. క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాజేష్, నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు మణికంఠ, కొటేషన్, హైదరాబాద్ జిల్లా నాయకులు తిరుపతి, రాజు, సురేష్, హరీష్ లతో పాటు తదితరులు ఉన్నారు.

గద్దె నెక్కిన ప్రభుత్వం ఏ హామీ సంపూర్ణంగా పూర్తి చేయలేదు

- బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు సిగ్గు చేటు

నవతెలంగాణ-నంగునూరు : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అబద్ధపు హామీల మీద గద్దెనెక్కిన ప్రభుత్వం 13 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీలను సంపూర్ణంగా పూర్తి చేసింది లేదని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్యలు ఆరోపించారు. నంగునూరు మండల కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడారు. కాళేశ్వరం కుంగి పోయింది, కూలిపోయిందని కాంగ్రెస్ పెద్దలు, మంత్రులు అబద్ధపు ప్రచారాలు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ నీటిని ఎలా విడుదల చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రూ.15 వేలు రైతు భరోసా , రూ.2 లక్షల సంపూర్ణ రైతు రుణమాఫీ, ప్రతి మహిళకు 2500 హామీలను అమలు చేయకుండా పథకాలకు ఎగనామం పెట్టి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ నట్టేట ముంచిందని మండిపడ్డారు. కాళేశ్వరం వృధా అని దాని వల్ల ఫలితం ఏమి లేదని పిచ్చి ప్రేలాపనలు చేసిన కాంగ్రెస్ పెద్దలు, మంత్రు లు వారి హయాంలోనే గత రెండు సంవత్సరాల నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగానే సాగు నీరుతో గత వాన కాలంలో రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చిందని చెప్పారు. కేసీఆర్, హరీశ్ రావు ల కృషి వల్ల ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సొసైటి చైర్మన్ కోల రమేశ్ గౌడ్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి,కర్ణకంటి వేణు, అజీజ్ పాషా, ఆకుబత్తిన రాము, రాంరెడ్డి, రచ్చ సిద్ధు,కోల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి



నవతెలంగాణ -దౌల్తాబాద్

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు.అధిక వేగం, మానవ తప్పిదం వల్ల ప్రమాదాలు జరిగే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సూచించారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఇన్సూరెన్స్, మోహనాల ఫిట్నెస్ కలిగి ఉండి వాహనాలు నడపాలని పరిమితికి మించి వాహనం వేగంగా నడపొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి వాహనదారుడు తనకు తానుగా మరితే వాహనాలు నడిచినప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

• మచ్చ శ్రీనివాస్



నవతెలంగాణ-దుబ్బాక

ఇటీవలే దుబ్బాక పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ కాన్వాయిని అడ్డుకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అడ్డుపడిన బీఆర్ఎస్ నాయకులను నిలువరించాల్సిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి.. దుబ్బాక సీఐను దూషించడం బాధాకరమన్నారు.మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకున్నవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సురేష్, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్, సోషల్ మీడియా నాయకులు కర్ణంపల్లి రమేష్ గౌడ్, అనంతుల స్వామి, మాడుగుల ఎల్లం, ఆకుల భరత్, మంద శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్ రెడ్డి,ఐరేని సాయితేజ గౌడ్,దేవుని రాజు, ఎండీ.సలీముద్దీన్ పలువురున్నారు.

కార్మికుల సమస్యలపై సీఐటీయూ సమరశీల పోరాటాలు

• జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

కార్మికుల హక్కులు వారి సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ అన్నారు. సిద్దిపేట ఉద్యమ కేంద్రంగా జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, కర్షకుల కొరకు సీఐటీయూ అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ నెల 20 న సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రారంభం కానున్న 'జిల్లా ప్రజా సంఘాల కార్యాలయం (కార్మిక కర్షక భవన్)' ప్రారంభోత్సవానికి జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.వివిధ రంగాల కార్మికులు,శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో జిల్లా కేంద్రంలో 'కార్మిక కర్షక భవన్'ను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాలోని కార్మిక, కర్షకులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

• రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు జరుగు సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల జయప్రదానికై ప్రచార జాతను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు మొట్టమొదటిసారిగా సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలు విజయవంతం కావాలని ఇప్పటికే అనేక రూపాల్లో ప్రజల నుంచి మద్దతును కోరామని, ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. అలాగే 25న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, కామ్రేడ్ రాఘవులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఈ బహిరంగ సభకు కార్మికులు రైతాంగం, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువకులు, మహిళలు అన్ని రంగాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై లోతైన చర్చ జరిపి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని వాటికనుగుణంగానే రాబోయే కాలంలో పోరాటాలు ఉంటాయని తెలిపారు. బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కలిసి రావాలని కోరారు. దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టి రాష్ట్రంలో జీఎస్టి పేరుతో పన్నులను దోచుకుని వెళ్లి రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో కేంద్రం దోబూచులాటాడుతుందన్నారు. దాన్ని చూస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉరుకుంటుందని, తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రానికి రావాల్సిన వాటా కోసం రాష్ట్ర హక్కుల కోసం భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. వాటికనుగుణంగానే ఈ మహాసభలో కార్యచరణ ఉండబోతుందన్నారు. రాబోయే కాలంలో నిర్వహించే పోరాటాలకు ప్రజల నుంచి వారి మద్దతును కూడగడతామన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ ప్రచార జాత కార్యక్రమంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్ష వహించగా కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని



గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట మావో, బద్దిపడే కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, బండ కింద అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, సింగిరెడ్డి నవీన, అమ్ముల బాల నర్సయ్య, జాలిగాపు శిరీష, దాసరి ప్రశాంత్, నాయకులు తిరుపతిరెడ్డి, మామిడాల కనకయ్య, పోతిరెడ్డి రాజు, అరవింద్,కనకచారి, రవీంద్ర చారి, రాజిరెడ్డి, ఎల్లయ్య, కళావతి, కొండం సంజు, అభిషేక్ భాను, రాజనర్సు, మల్లయ్య, రాజయ్య, నరసింహులు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా ప్రజా సంఘాల కార్యాలయం ప్రారంభోత్సవము

• కార్మిక... కర్షక భవన్ ప్రారంభోత్సవానికి హాజరవుతున్న బి.వి. రాఘవులు

నవతెలంగాణ-సిద్దిపేట

కార్మికులు, రైతులు, హమాలీలు, పారిశుధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆశ, అంగన్వాడి వంటి స్కీం వర్కర్లు, విద్యుత్తు రంగ కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, సీఐటీయూ, అనుబంధ సంఘాల వారికోసం తమకు ఒక సొంత భవనం ఉండాలని, ప్రజా సంఘాల సహకారంతో నిర్మాణమైన జిల్లా ప్రజా సంఘాల కార్యాలయం (కార్మిక, కర్షక భవనం) సోమవారం ఉత్సాహవంతమైన వాతావరణంలలో ప్రారంభం కాబోతున్నది. మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్య అతిథి సీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి, సీపీఐఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి.వి. రాఘవుల చేతుల మీదుగా భవనం ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా జరిగే సభకు సభాధ్యక్షులుగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఆముదాల మల్లారెడ్డి వ్యవహరించనున్నారు. అతిధులుగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జి. నాగయ్య, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తీగల సాగర్ హాజరవుతున్నారు. ప్రజా సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. భవిష్యత్ కాలంలో ప్రజల, బడుగు, బలహీన వర్గాల, మహిళల, అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి ఈ భవనం ముఖ్య కేంద్రంగా మారనున్నది.

కష్టజీవుల సమస్యల పరిష్కార వేదిక

ఆముదాల మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు.



కష్టజీవుల సమస్యల పరిష్కార వేదికగా కార్మిక కర్షక భవనం మారనున్నది. భవనం నిర్మాణం సంతోషకరం. రాబోవు కాలంలో ఉద్యమాలకు కేంద్రంగా మారనున్నది. సిద్దిపేట జిల్లా కష్టజీవుల ఉద్యమాలు, నిర్మాణాలు, సమస్యల పరిష్కారాలకు భవనం ఉపయోగపడుతుంది. కార్మికుల, కర్షకుల పోరాటాల ప్రాధాన్యత పెరుగుతుంది. సామాజిక ఉద్యమాలకు కేంద్రంగా ఈ భవనం మారనున్నది. నిరంతరం ప్రజలను ఐక్యమత్యం చేయడానికి, మారుతున్న ప్రభుత్వాల, పాలకుల విధానాలతో కలుగు ఇబ్బందులను చర్చించడానికి ఇది సరైన వేదిక కానున్నది. అన్ని వర్గాల కష్టజీవుల ప్రజల సమస్యలు చర్చించి, నిర్ణయం తీసుకోవడానికి, ఉద్యమ నిర్మాణం చేపట్టడానికి అనుకూలమైన భవనంగా మారనున్నది. వామపక్ష ఉద్యమాలకు నిలయంగా మారనున్నది. కష్టజీవుల సహకారంతో నిర్మాణమైన భవనం ప్రారంభించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది.

అందరి ఆర్థిక సహకారంతోనే భావన నిర్మాణం

ఈ రోజుల్లో ఏదైనా సంఘానికి భవన నిర్మాణం జరగాలంటే



పెట్టుబడిదారులు, బడా రాజకీయ నాయకుల సహకారంతోనే నిర్మాణం జరుగుతున్న సమయంలో.... కార్మిక... కర్షక భవనం మాత్రం అందుకు భిన్నంగా ఉపాధి హామీ కూలీలు, రైతులు, కార్మికులు, మహిళా కూలీలు, విద్యార్థులు, పారిశ్రామిక రంగాల కార్మికులు ఒకరోజు పనిలో వారు సంపాదించిన దాని నుంచి ఇచ్చిన కొంత ఆర్థిక సహకారంతోనే భవన నిర్మాణం జరిగింది. పేదలు, కూలీలు, కార్మికులు, మహిళలు, ఉద్యోగులు ఇచ్చిన చిన్న చిన్న ఆర్థిక సహకారంతోనే ఈ భవన నిర్మాణం జరిగిందంటే దాని యొక్క ప్రాధాన్యత, విశిష్టత తెలుస్తున్నది. ఈ భవన నిర్మాణంలో ఒకరి పాత్ర కాకుండా, కష్టజీవుల భాగస్వామ్యం కావడంలోనే భవన నిర్మాణం ప్రాముఖ్యత తెలుస్తున్నది. భవిష్యత్తులో తమకు అండగా ఉంటుందన్న నమ్మకంతోనే, గతంలో తమకు అందిన సహకారాన్ని గుర్తుంచుకొని భవన నిర్మాణానికి ఇతోదికంగా కష్టజీవులు సహకారం అందించారు.

జోరుగా సాగిన కొమురవెల్లి మల్లన్న జాతర

• భక్తులతో రద్దీగా మారిన మల్లన్న ఆలయం
• పట్నం వారానికి భారీగా తరలివచ్చిన భక్తులు
• స్వామి వారి దర్శనానికి 6 గంటల సమయం

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న జాతర ఆదివారం జోరుగా సాగింది. కోరమీసాల కొమురెల్లి మల్లన్నకు, గుట్టపై ఎల్లమ్మకు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలతో జాతర అంత సందడిగా మారింది. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి వారానికి హైదరాబాదు నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. భక్తులు గంగిరేణి చెట్టుకు ముడుపులు కట్టి మల్లన్నకు ఒడి బియ్యం, పట్టు బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులుభారీగా తరలి రావడంతో స్వామి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. బ్రహ్మోత్సవాల్లో మొదటి వారాన్ని పట్నం వారంగా పిలుస్తారు. అనావాయితీగా హైదరాబాద్‌కు చెందిన యాదవ భక్తులు భారీగా తరలి వచ్చి మల్లన్నను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రమే కొమురవెల్లి చేరుకున్న భక్తులు దూళి దర్శనం చేసుకోని ఆలయ, ప్రయివేటు వసతి గదులలో బసచేశారు. వేకువజామునుంచే స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మూడు నెలల పాటు జరిగే జాతరకు స్వామి వారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీష్ ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి సుమారు 25 లక్షల మంది దర్శించుకుంటారని ఆలయ అధికారులు అంచనా వేశారు. 2025 జాతర బ్రహ్మోత్సవాలకు పట్నంవారం సందర్భంగా సోమవారం తోట బావివద్ద హైదరబాద్‌కు చెందిన భక్తులు (మాణిక్యం పోచయ్యకుటంబ సభ్యులు) నిర్వహించే పెద్ద పట్నం, అగ్నిగుండాలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు . తోటబావి మొదటి ఆదివారం పెద్ద పట్నం . అగ్నిగుండాలు నిర్వహించే స్థలంలో భారీ ఇనుప గేట్లు ఏర్పాటు చేస్తూ అగ్నిగుండాలు భక్తులు వీక్షించడానికి, దాటడానికి అన్ని ఏర్పాట్లు ఆలయ అధికారులు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు దర్మదర్శనం, రూ100తో శీఘ్ర దర్శనం రూ150తో విశిష్ట, రూ 500 వివిఐపి దర్శనాల కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసారు.

భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు

కొమురవెల్లిలోని ,బస్టాండ్,పెద్దమ్మ ఆలయం,రాంసాగర్ రోడ్డులోని కుర్మసత్రం వరకు చేర్యాల రోడ్డులోని బస్టాండ్, వైజంక్షన్ స్వాగత తోరణం వరకు భక్తుల కొరకు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలోనికి వాహనాలు రాకుండ పోలీస్ శాఖ అధికారులు ఆంక్షలు విధించారు.

పట్నం వారం సందర్భంగా ప్రధాన రహదారులన్ని కొమురవెల్లి వైపే కొన సాగాయి. ఆలయానికి చేరుకునే రహదారుల్లో 2 కి.మీ మేర భక్తులు నిండిపోయారు. మల్లన్న దర్శనానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా



సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్, చేర్యాల సీఐ శ్రీను నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మల్లన్న దర్శనానికి 6 గంటల సమయం

స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువజామునుంచే క్యూలైన్లలో వేచి ఉన్నారు. ధర్మ దర్శనంలో భక్తులు 6 గంటలు, ప్రత్యేక దర్శనంలో 4గంటలు, శీఘ్ర దరశనంలో 3 గంటలు, వీ.వీఐపీ దర్శనంలో 2 గంటలు భక్తులు వేచి ఉన్నారు. స్వామివారి దర్శనం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు పాలక మండలి సభ్యులు ఆలయ ఈఓ రామాంజనేయులు సేవలందించారు.

నిధులు మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-సంగుసూరు



మండల కేంద్రానికి పలు అభివృద్ధి పనులకు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ రూ. ఒక్క కోటి ఇరవై లక్షల మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు యం.డి. ఇమ్రాన్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన మంత్రి కొండా సురేఖకు, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిని దృష్టిలో పెట్టుకుని నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ ద్వారా పదిలక్షల వరకు ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, డ్వాక్రా రుణాలు, కొత్త రేషన్ కార్డులు, వివిధ కార్పోరేషన్‌ల ద్వారా నిరుద్యోగ ఉపాధి అవకాశాలు, ఉద్యోగుల నియామకాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని గర్వంగా చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ప్రజలు అప్పగిస్తే అప్పుల కుప్పలుగా మార్చిన ఘనత ఆ పార్టీది కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి జీర్ణించుకోలేక విమర్శలు చెయ్యడం విడ్డూరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడుగు సదానందం, బడె అశోక్, పోల్ రెడ్డి నగేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో బాధితునికి ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన పిట్టల కరుణాకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విష యాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే చొరవ తీసుకొని రూ.75 వేలు ఎల్ ఓసీ మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సంద ర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మె ల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సిద్దులు, బీఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గదరాజు చందు,మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ, యూ త్ నాయకులు కనకయ్య, ఇప్పల ఆనం దం, గదరాజు నర్సింహులు, మేస్త్రి నర సింహులు, ఇప్పల బాల నర్సయ్య,పెద్ద అంజయ్య, గదరాజు కనుకయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

• భూంపల్లి ఎస్ఐ హరీష్

నవతెలంగాణ-మిరుదొడ్డి : ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని బొంపల్లి ఎస్సై హరీష్ అన్నారు. ఆదివారం అక్బర్‌పేట, భూం పల్లి, మండలంలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులకు యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు నిబంధ నలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధిం చిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. హెల్మెట్ వాడకపోతే ప్రమా దాలు ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుం దని చూపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అక్కన్నపేట అభివృద్ధికి రూ.50కోట్లు

గిరిజన తండాలకు భారీ నిధులు
అభివృద్ధిలో దూసుకుపోతున్న అక్కన్నపేట
గౌరవెల్లి, గండిపల్లి త్వరలో పూర్తి
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్.

నవతెలంగాణ-అక్కన్నపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిరిజన మండల మైనటువంటి అక్కన్నపేట అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఏడాది నుంచి దాదాపు 50 కోట్లకు పైగానే అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, త్వరలో మరో 35 కోట్ల అభివృద్ధి నిధుల కోసం కార్యచరణ రూపొందిస్తున్నామని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం అక్కన్నపేట మండలంలోని బొడిగపల్లిలో 1.5కోట్లతో పీడబ్ల్యుడి రోడ్డు, బంజారాహిల్స్ తండాలో త్రాగునీటి నల్లాలు, సేవానాయక్ తండాలో త్రాగునీరు పైపులైన్లు, సేవాలాల్ మహారాజ్ తాండాలో ఓహెచ్ఎస్ఆర్ పైపులైన్, కపూర్ నాయక్ తండా పరిధిలోని తుక్కి తండాలో బీటీ రోడ్డు, గండిపల్లి, కుందన్ వానిపల్లిలో బీటీ రోడ్డు, మంజు నాయక్ తండాలో బీటీ రోడ్లను ప్రారంభించి, పలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో గిరిజన తాండాలు వెనుకబడ్డాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన తండాలకు, ఇతర గ్రామాలకు 50 కోట్ల నిధులతో ఎన్నో అభివృద్ధి పనులను పూర్తిచేసుకున్నామని తెలియజేశారు. మరో 35 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు చేసుకుందామని అన్నారు. అంతేకాకుండా ప్రతి తండాలో మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తెలియజేయాలని కోరారు. అక్కన్నపేటకు అన్నదమ్ముల్లా ఉండే గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా అందిస్తామని అన్నారు. అక్కన్నపేట అభివృద్ధికి అన్ని విధాల సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొంద్రాల దాము, బీసీ సెల్ అధ్యక్షులు చింతల బాలరాజు, సింగిల్ విండో డైరెక్టర్లు, బుర్ర ప్రభాకర్, బండి కుమార్, మార్కెట్ డైరెక్టర్లు బైకని శ్రీను, రవి, సీనియర్ నాయకులు బద్దం రాజిరెడ్డి, కైలు నాయక్, సుగూర్తి బాలరాజు, తిరుపతి నాయక్, లింగంపల్లి సారయ్య, భాస్కర్ నాయక్, స్వామిరెడ్డి, గంపల శ్రీనివాస్, రాగి శ్రీనివాస్, అక్బర్ పాషా, కాశబోయిన రవి, గండిపల్లి సీనియర్ నాయకులు బందారపు రాజయ్య, వెంకటేష్, చొక్కం గణేష్, రాజునాయక్, బందారపు శ్రీను, మంద పర్శరాములు, పంగ రాకేష్, తదితరులు, పాల్గొన్నారు.

యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

• బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజ స్వామి.



నవతెలంగాణ-దౌల్తాబాద్

యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు క్రీడలలో రాణించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజ స్వామి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన సీజన్ -2 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన సీజన్- 2 క్రికెట్ టోర్నమెంట్ లో యువకులు, గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత సన్మార్గంలో నడవడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టుకు రూ.15 వేల నగదు బహుమతి అందించారు. ఓటమి చెందిన జట్టు సభ్యులు నిరుత్సాహపడకుండా మళ్లీ తిరిగి గెలుపొందడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రోత్సాహించారు. తాను ఎల్లవేళలా గ్రామ యువకుల ఆశయాలకనుగుణంగా పనిచేస్తానని యువతకు అండగా ఉంటానని అందరం కలిసి గ్రామ అభివృద్ధికి పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

• డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్



నవతెలంగాణ-సిద్దిపట

75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం సిద్దిపేటలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ తెలిపారు. డిబిఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రచార ఉద్యమంలో భాగంగా సోమవారం సిద్దిపేట పట్టణంలోని టి.పి.టి.ఎఫ్ ఉపాధ్యాయ భవన్ లో జిల్లాస్థాయి భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సదస్సును విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

మద్యం సేవించి ఆటోలు నడపవద్దు

• ఎస్ఐ రవికాంత్ రావు



నవతెలంగాణ- తొగుట

మద్యం సేవించి ఆటోలు నడపవద్దని తొగుట ఎస్ఐ రవికాంత్ రావు సూచించారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో సిబ్బందితో కలిసి ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు, యువకులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలన్నారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని సూచించారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబం ధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూ రెన్స్ వెంట తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు యువకులు మండల ప్రజలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సపాయి కార్మికుడు మృతి

నవతెలంగాణ-రాయపోల్



(ఫైల్)

అనారోగ్యంతో చికిత్స పొందుతూ సఫాయి కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన దయ్యాల నర్సయ్య గత ఎనిమిది సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు ఉదయం నిద్ర లేచింది మొదలు గ్రామంలోని వీధులన్నీ శుభ్రం చేస్తూ ఇంటింటికి ట్రాక్టర్ సహాయంతో చెత్త సేకరణ చేస్తూ గ్రామం పరిశుభ్రంగా ఉంచడంలో వీరి సేవలు ఎనలేనివి. ప్రతినిత్యం మురికి చెత్తతో పోరాటం చేస్తూ తాము అనారోగ్యం బారినపడుతున్న ఎంతోమంది ప్రజలను ఆరోగ్యంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం. దయ్యాల నర్సయ్య కూడా రాయపోల్ మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూనే గత నాలుగైదు రోజుల నుంచి అనారోగ్యానికి గురయ్యాడు. శనివారం చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం మెరుగుపడకపోగా పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. కాగా నర్సయ్య కుటుంబం నిరుపేద దళిత కుటుంబం కావడంతో కేవలం సఫాయి కార్మికుడి జీతం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఎన్నో అష్ట కష్టాలు పడుతూ తన ఇద్దరు కూతుర్ల వివాహం చేసి కష్టాన్ని నమ్ముకుని బతుకు బండిని సాగిస్తున్నాడు. కుటుంబ యజమాని మృతి చెందడంతో నర్సయ్య కుటుంబానికి తీరని లోటు ఏర్పడింది. నర్సయ్య పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు కూడా డబ్బులు లేవని గ్రామస్తులు చందాలు వసూలు చేశారు. నర్సయ్య గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ మృతి చెందాడు కాబట్టి వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని మీనాజీపేట్ గ్రామంలో ఆదివారం రోజున ఉన్నత వపాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో 2007-08 విద్యాసంవత్సరానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిధులుగా వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ చాల సంవత్సరాల తరువాత అందరిని కలుసుకోవడం ఎంతో అందంగా ఉందన్నారు. తమ విద్యార్థి దశలోని తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్, రాజేష్, ఉమాదేవి, శైలజ, లక్ష్మీనర్సయ్య శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, పాల్గొన్నారు.

మృతి చెందిన యువకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జగదేవపూర్



అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం జగదేవ్ పూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రాచకొండ ఐలయ్య (29) ఉదయం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వంటిమామిడిలోని ఆర్ వీ ఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతునికి భార్య కూతురు ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందించిన వారిలో మండల రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి బాల్ నర్సయ్య రాచమల్ల కిష్టయ్య నారాయణ ఎడపల్లి వెంకటయ్య ,కనకారావు, రాచకొండ ఆంజనేయులు, కర్ణాకర్ పాల్గొన్నారు.

జ్ఞాపకాలు అపూర్వం



నవతెలంగాణ-గజ్వేల్

పూర్వ విద్యార్థుల జ్ఞాపకాలు అపూర్వకంగా నిలుస్తాయని విద్యాబోధన చేసిన గురువులు నర్సింలు, ప్రసాద్, శ్రీనివాస్, సర్వేశ్వరరావు, అచ్చిత్ రెడ్డి, సుఖేందర్ రెడ్డిలు అన్నారు. గజ్వేల్ మండలం సెంటిమెంట్ హై స్కూల్ 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం గజ్వేల్లో నిర్వహించుకున్నారు. అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలను పూర్వం గురువులు జ్ఞాపకం చేశారు. చదువుతోపాటు అందరితో కలుపుకోలు ఉంటూ మంచి విజ్ఞానం పొందినట్లు వారు పేర్కొన్నారు. దాదాపు 30 మంది పైగా పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసి తమను ఘనంగా సన్మానించడం గొప్ప విషయంలో గురువులు అన్నారు. ప్రస్తుతం వివిధ రంగాలలో విద్యార్థులు స్థిరపడడం తమకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. చదువుతోపాటు విద్యాబుద్ధులు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావడం గొప్ప విషయమన్నారు. పట్టుదలతో విద్యార్థులు చదివే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంగం రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, రవీందర్, రజనీకాంత్, వెంకటేష్, నాగేష్, కిరణ్ కుమార్, భాగ్యలక్ష్మి, స్రవంతి, ధనలక్ష్మి, మంగమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నియోజకవర్గం చిన్న కోడూరు మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ, ప్రస్తుత డీసీసీబీ డైరెక్టర్ నముండ్ల రాంచంద్రం మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటుని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ రాగుల సారయ్య తెలిపారు. ఆయన మృతి పట్ల సారయ్య సంతాపం వ్యక్తం చేశారు. తనతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీగా 10 ఏళ్లుగా తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటన్నారు. ఎప్పుడు ప్రజా సేవ, అభివృద్ధి గురించే పరితపించే ఒక మంచి నాయకున్ని కోల్పోయమన్నారు.. గ్రామంలో మండలం తన సేవలు ఎల్లప్పుడూ నిలిచిపోతాయని ఆయన సేవలను కొనియాడారు. అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

సత్తుగారి ముత్యం రెడ్డి మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్.

నవతెలంగాణ-దౌల్తాబాద్

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తుగారి ముత్యంరెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమైన మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ముత్యం రెడ్డి మృతుదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి నిస్వార్థంగా పనిచేస్తూ అందరి ఆదరాభిమానాలు పొందిన ముత్యంరెడ్డి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, వెంకట్ రెడ్డి, యూసుఫ్, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గల్వ జీవన్ రెడ్డి, చింతకింది మంజూర్, పాటు గ్రామాల నాయకులు, కార్యకర్తలు అంత్యక్రియలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గజ్వేల్ అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతున్నదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీలు దశలవారీగా అమలు జరుగుతున్నాయన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పెండింగ్ పనులను పూర్తి చేసినందుకు నర్సారెడ్డి నడుము బిగించినట్లు ఆయన చెప్పారు. రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు పూర్తి చేసేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పెండింగ్ పనులను పూర్తి చేయలేకపోయిందని ఇందులో రింగురోడ్డు, రేడియల్ రోడ్లు, కోట మైసమ్మ రోడ్లు ఉన్నాయన్నారు. ప్రజల ఇబ్బందులను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం



నవతెలంగాణ-గజ్వేల్

హిందూ ధర్మాన్ని కాపాడు కుందాం సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభలో పాల్గొన్న గురువులు పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో జరిగిన కార్యంలో సద్గురు మహాదేవ స్వామి పిలుపునిచ్చారు. నా దేశం, నా ధర్మం, సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని లక్ష్యంతో పని చేద్దామని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటించాలని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కందులు వచ్చినా హిందువులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ ప్రాంతంలో హిందువుల ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీ మాత, వీర ధర్మాజీ, హరిదాసు స్వామి, శివకుమార్ స్వామీజీ, శ్రీనివాస్ స్వామి జీ, బైరా రాజేష్ , శివకుమార్, బాల్ కుమార్, సందీప్, అరవిందు, చంద్రశేఖర్ స్వామి, సోమేశ్వర పంతులు, వీరభద్ర స్వామి పాల్గొన్నారు.

పదవి ఉన్నా లేకున్నా చివరి వరకు ప్రజాసేవే



- 30 యేళ్లుగా పేద ప్రజలకు సేవ చేస్తున్నాం మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్
- దుబ్బాక ప్రజల రుణం ఎప్పుడు మరవలేను.
- రాయపోల్, దౌల్తాబాద్ మండలాలలో పేదలకు దుప్పట్ల పంపిణి

నవతెలంగాణ-రాయపోల్

పదవి ఎప్పుడు శాశ్వతం కాదు అని పదవి ఉన్న లేకున్నా పేద ప్రజలకు అండగా ఉండి చివరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూ రాజకీయాలలోనే ఉంటానని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. ఆదివారం రాయపోల్, దౌల్తాబాద్ మండలాలో దాతల సహకారంతో పేద ప్రజలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 నుంచి దుబ్బాకలో నియోజకవర్గంలో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికి అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల మధ్యనే ఉంటున్నానన్నారు. కొందరు నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే వస్తారని కాని తాను మాత్రం దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖలలో పాలుపంచు కుంటున్నట్లు గుర్తు చేశారు. శాంతి లాల్ జైన్, ఉత్తమ్ జైన్ చంపాలాల్ జైన్ దూడారాం దేవాసి రాజ్ కుమార్ యాదవ్ దాతల సహకారంతో రాయపోల్ దౌల్తాబాద్ మండలాలలో 800 మంది పేదలు వృద్ధులు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలకు ఎలాంటి ఆప ద వచ్చిన తాను అక్కడనే ఉంటు వస్తుండడంతో ఇంత స్థాయికి ఎదిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో బీఆర్ఎస్ రాయపోల్, దౌల్తాబాద్ మండలాల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రహీముద్దీన్, రాయపోల్ మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, ఎంపిటిసిలా ఫోరం మాజీ మండల అధ్యక్షులు బండారు దేవేందర్, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు సికిందర్, రాజిరెడ్డి, మంజూర్, మాజీ సర్పంచ్లు కరుణాకర్ స్వామి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఓ సువర్ణావకాశం



నవతెలంగాణ-జోగిపేట

చదువు మానేసిన, దూరమైన వారికి ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశం లాంటిది అని.. దానిని సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకట స్వామి అన్నారు. జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ తరగతులను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటి దని.. చదువు మానేసిన వాళ్ళు చదువుకు దూరమైన వాళ్ళు ఓపెన్ స్కూల్లో చదు వుకోవడానికి ఒక మంచి అవకాశమన్నారు. ప్రతీ ఒక్కరు దీనిని ఉపయె ాగించుకొని బాగా చదువుకొని ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ విట్టల్, అధ్యాపకులు శ్రీనివాస్,యాదు, ఖదీర్ పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్



నవతెలంగాణ-మునిపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాల దగా చేస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ ఆరోపించారు. పీఎల్ఆర్ గార్డెన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆదివారం మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో రైతు భరోసా ఎకరాకి రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి.. నేడు అధికారంలో ఉన్నప్పుడు ఒక పంట రైతుబంధు ఎగ్గొట్టి, ఇప్పుడు ఆరువేలు ఇస్తామని ప్రకటించడం రైతులను దగా చేయడమే అన్నారు. అంతేకాకుండా ఒకే విడత రైతు రుణమాఫీ చేస్తామని.. నాలుగు విడతలుగా సగం సగం రుణమాఫీ చేయడం రైతులను దగా చేయడం కాదా అని ప్రశ్నించారు. నాలుగో విడత డబ్బులు ఇప్పటికీ బ్యాంకుల్లో రైతు ఖాతాల్లో జమ కాలేదని.. ఇలా ప్రతి విషయంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తున్నదని దుయ్యబట్టారు. ఈ విషయాన్ని ప్రజల సహకారంతో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో నిలదీయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గౌడిగామా శివ శంకర్, ఉపాధ్యక్షుడు భాస్కర్, అంతారం మాజీ సర్పంచ్ ఎడ్ల శంకర్, విశ్వనాథం, కుమ్మరి శేఖర్, పెద్దలోడి వెంకటేశం, కుత్బుద్దిన్, మొగులయ్య, మల్లేశం,మౌలానా, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

తుక్కుగూడ ఘటనకు నిరసనగా నేడు(సోమవారం) అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో చేపట్టనున్న నిరసన ప్రదర్శనల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంబపురం అశోక్, బి.సాయిలు జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాత్ జాదవ్, జిల్లా కార్యదర్శులు మడుపతి నరేష్, ఎం. నర్సయ్య, కె.హరి సింగ్‌లు పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా మహే శ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రాములు పాఠాలు బోధిస్తుండగా.. ఆయన మోకాలు పొరపాటున అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థికి తగిలిందనే కారణంతో పాఠశాలతో ఏమాత్రం సంబంధం లేని భక్తుల ముసుగులో ఉన్న అసాంఘిక శక్తులు సుమారు 50మంది ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. అసభ్యకర పదజాలంతో దూషించడంతో పాటు విచక్షణ రహితంగా కొట్టడం సిగ్గుచేటన్నారు. బట్టలు చింపి వేసి.. 8వ తరగతి విద్యార్థి కాళ్ళు మొక్కించి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల కార్యాలయంలో ఉన్న పర్నిచర్ కూడా ధ్వంసం చేశారన్నారు. ఈ విషయమై బాధిత ప్రధానోపాధ్యాయుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు.

వరల్డ్ కన్సుమర్ రైట్స్ సంస్థ జిల్లా వైస్ చైర్మన్‌గా పుల్లూరి ప్రకాష్



నవతెలంగాణ-సంగారెడ్డి

వరల్డ్ కన్సుమర్ రైట్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నలమాసు శ్రీకాంత్ గౌడ్ సంగారెడ్డి జిల్లా వరల్డ్ కన్సుమర్ రైట్స్ సంస్థ వైస్ చైర్మన్‌గా డా.పుల్లూరి ప్రకాష్‌కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 4 రాష్ట్రాలలో ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించిందని, త్వరలోనే దక్షిణ భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో సంస్థ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ,వినియోగదారునికి అవగాహన తోపాటు భాద్యతలు తెలియజేయడం ప్రధాన కర్తవ్యమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షురాలు అరుణ , ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వర రావు, మాశెట్టి ప్రభాకర్, జ్ఞానేశ్వరి, నవీన్, రమేష్, సొహైల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కొమురవెల్లి

బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొంగు రాజేందర్ రెడ్డి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. వైద్య పరీక్షల ద్వారా ప్రారంభంలోనే రోగాలను గుర్తించి సరైన చికిత్స అందించి నివారణ మార్గాలు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి సుమారు 600 మంది వచ్చారని 500 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు వైద్యులు మణిదీప్ రావు, సాయి శ్రీ, రవితేజ గౌడ్ ,సంతోష్ కుమార్, కృష్ణ కుమార్, మమతా రెడ్డిలు పాల్గొని కంటి, సాధారణ వ్యాధుల, స్త్రీ , పిల్లల, , నరాల ,ఎముకల నిపుణుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత వృద్ధులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

వృద్ధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆదివారం ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ తన జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పులి క్రిష్ణ నాయకులు, కార్యకరలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.కాంగ్రెస్ నాయకులు పోచయ్య,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, వినయ్, మల్లికార్జున్, మాధవ్ రావు, సాజిద్, రంగోని రాజు, ఎర్రల రాజు, శంకర్, పులి శ్రీనివాస్, సంతోష్, రమేష్, రవీందర్ రెడ్డి, పర్శరామ్, రాజు, శ్రీధర్, పర్శయ్య, సాగర్, సంతు, శ్రావణ్, కుమార్, శ్రీను, చందు, వర్ధన్, నరేష్, ఆర్యన్, కార్తీక్,రాజు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి కూలి మృతి



నవతెలంగాణ-దుబ్బాక

ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి ఓ కూలి మృతి చెందిన ఘటన దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో శనివారం రాత్రి జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు.. రామక్కపేట గ్రామానికి చెందిన రంగు మల్లేశం (48) ఇదే గ్రామంలోని ఓ కట్టేకోత మిషన్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి ఇంట్లోంచి బయటకు వెళ్లిన మల్లేశం తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతకగా ఆదివారం ఉదయం రామక్కపేట-పెద్ద చీకోడు దారిలో ఉన్న మురికి కాలువలో పడి ఉన్నాడు.అ ప్పటికే చనిపోయాడని గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా.. పోస్ట్ మార్టం నిమిత్తం దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రికి తరలించారు.మృతుడి భార్య నరసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.